ప్రజాశక్తి

సోమవారం 9 అక్టోబర్ 2023

12 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

ఉపాధ్యాయులకు అందని జీతాలు

సాంకేతిక కారణమంటున్న విద్యాశాఖాధికారులు

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి

ఉపాధ్యాయులను జీతాల సమస్య వెంటాడుతోంది. ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో ఉపాధ్యాయులకు సెప్టెంబరు జీతాలు అందలేదు. ఉమ్మడి జిల్లాలో వివిధ యాజమాన్యాల కింద దాదాపు 14 వేల మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. వీరిలో అత్యధిక మందికి శనివారం సాయంత్రం వరకూ జీతాలు పడలేదు. ప్రతి నెలా ఒకటిన జీతాలను ప్రభుత్వం చెల్లించాల్సివుంది. వారం రోజులు దాటుతున్నా ఇంకా జీతాలు చెల్లించకపోవడంతో కొంతమంది ఉపాధ్యాయులు కుటుంబ అవసరాల కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. జీతాలు రాకపోవడంతో బ్యాంకులకు చెల్లించాల్సిన వాయిదాలు, కుటుంబ ఖర్చులు, మందులు, ఇతర అవసరాలకు అప్పులు చేయాల్సి వస్తోందని ఉపాధ్యాయులు చెబుతున్నారు. సాంకేతిక కారణాల వల్ల చినగదిలి మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఆగస్టు జీతాలు పడలేదని అధికారులు

చెబుతున్నారు. తరుచూ జీతాల చెల్లింపులో జరుగుతున్న జాప్యంతో జీతంపై ఆధారపడ్డ ఉపాధ్యాయులు కుటుంబ అవసరాలకు అవస్థలుపడుతున్నారు.

జీతాల ఆలస్యం సరికాదు

వారం దాటినా ఉపాధ్యాయులకు జీతాలను ప్రభుత్వం చెల్లించకపోవడం అన్యాయం. ఉద్యోగులు, ఉపాధ్యాయులు ప్రతి నెలా జీతాలు కోసం ఎదురుచూడాల్సి వస్తోంది. జీతాలు ఆలస్యంగా చెల్లించడంతో ఇఎంఐ చెల్లించే గడువు దాటిపోవడంతో పెనాల్టీ కట్టాల్సి వస్తోంది.

గొంది చినబ్బాయ్, యుటిఎఫ్ అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి

విమాన రాకపోకలు పెంచేందుకు ప్రణాళిక

- అంతర్జాతీయ ఎయిర్ కార్గోపై దృష్టి
- నైట్ ఆపరేషన్స్ టైమింగ్స్ తగ్గించాలని కోరుతున్నాం
- 'ప్రజాశక్తి'తో విశాఖపట్నం ఎయిర్ పోర్టు డైరెక్టర్ ఎస్.రాజారెడ్డి

ప్రజాశక్తి – గ్రేటర్ విశాఖ బ్యూరో

'విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయంలో విమానాల రాకపోకలు పెంచేందుకుగానూ భవిష్యత్ ప్రణాళిక రూపొందించాం. అంతర్జాతీయ కార్గోకుగల అన్ని అవకాశాలనూ పరిశీలించి ఎయిర్ పోర్టుకు మరింత రెవెన్యూ వచ్చే దిశగా చర్యలు చేపడుతున్నాం' అని విశాఖపట్నం ఎయిర్‌పోర్టు డైరెక్టర్ ఎస్.రాజారెడ్డి వెల్లడించారు. విమానాశ్రయ అభివృద్ధి, ఎయిర్ పోర్టు అడ్వైజరీ కమిటీ సమావేశాలు, నేవీకి తమవైపు నుంచి చేసే ప్రతిపాదనలపై ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే..

ఫ్లైట్స్ నైట్ ల్యాండింగ్ టైమ్ మార్పు ఏమైనా ఉందా ?

నైట్ ఆపరేషన్స్ క్లోజింగ్ టైమ్ విషయంలో నేవీ వెల్లడించిన ప్రకారం ప్రతి రోజూ రాత్రి 9 నుంచి ఉదయం 8 గంటల వరకూ తమకు రన్ వేను వదిలేయాలని ప్రతిపాదించింది. నవంబర్ 15 నుంచి అమలు చేయాలని కోరింది. ఈ టైంను రాత్రి 11 గంటల నుంచి ఉదయం 7 వరకూ చేయాలని ప్రతిపాదన చేశాం. ఇటీవల జరిగిన ఎయిర్‌పోర్టు అడ్వైయిజరీ కమిటీ (ఎఎసి) సమావేశంలోనూ మరోసారి ఈ అంశం చర్చకు వచ్చింది. సింగపూర్, ఇతర విమానాల రాకపోకలు తెల్లవారుజామున కూడా ఉంటున్నందున నేవీని టైమింగ్స్‌పై పై విధంగా కోరాం.

కార్గో ఫ్లైట్స్‌పై ఎలాంటి ప్రతిపాదనలు చేశారు?

అంతర్జాతీయ, జాతీయ విమానాలు పెంచేందుకు ఎయిర్‌లైన్స్ వాళ్లతో సంప్రదింపులు చేస్తున్నాం. ముఖ్యంగా కార్గో ఆపరేషన్స్‌ను మరింత పెంచేలా కృషి చేస్తున్నాం. అవసరమైన ప్రణాళికలు చేశాం. పై విషయాలన్నిటిపైనా అన్ని స్థాయిల్లోనూ సంప్రదింపులు జరిపాం. లేఖలు రాస్తున్నాం, నివేదికలు సిద్ధం చేశాం.

కొత్తగా ఏమైనా ఫ్లైట్స్ రాబోతున్నాయా?

కోవిడ్ కాలంలో దుబాయ్, బ్యాంకాక్, కౌలాలంపూర్ వంటి ఇంటర్నేషనల్ డెస్టినేషన్స్ నిలిచిపోయాయి. పునరుద్ధరించాలని ఎయిర్‌లైన్స్ వారికి లెటర్స్ రాస్తున్నాం. ఈ విషయంపై విశాఖపట్నం ఎంపీ ఎంవివి సత్యనారాయణ కూడా ఇటీవల జరిగిన ఎయిర్‌పోర్టు అడ్వైయిజరీ కమిటీ (ఎఎసి) సమావేశంలో సివిల్ ఏవియేషన్ మంత్రిత్వ శాఖ, రక్షణ మంత్రిత్వ శాఖతో సంప్రదించి పునరుద్ధరించేలా మాట్లాడతామని తెలిపారు. ఎయిర్ కార్గో ఆపరేషన్స్‌పైనా ఎఎసిలో చర్చించాం.

ఆక్యుపెన్సీ రేషియో ఎలా ఉంది?

విశాఖపట్నం – హైదరాబాద్, న్యూఢిల్లీ, ముంబయి, బెంగళూరు గమ్యస్థానాలకు మంచి గిరాకీ ఉంది. సుమారు 90 శాతం ఆక్యుపెన్సీ కనిపిస్తోంది. చెన్నయ్, కొల్‌కతా తదితర గమ్యస్థానాలకు 80 శాతం మేర ఆక్యుపెన్సీ ఈ ఆర్థిక సంవత్సరంలో ఉంది.

శాస్త్ర విజ్ఞానం జీవితంలో భాగమే

▶ వార్త 3లో..

పాఠశాలలు మూయొద్దు

▶ వార్త 4లో..

సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరు

ఇస్కఫ్ జాతీయ సమితి ఛైర్మన్ భానుదేబ్ దత్తా

ప్రజాశక్తి – కలెక్టరేట్ : సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రపంచ శాంతి కోసం ముందుకు సాగుతామని ఇస్కఫ్ జాతీయ సమితి ఛైర్మన్ భానుదేబ్ దత్తా అన్నారు. ఆదివారం అల్లూరి భవన్‌లో జరిగిన ఇండియన్ సొసైటీ ఫర్ కల్చర్ కో–ఆపరేషన్ అండ్ ఫ్రెండ్‌షిప్ (ఇస్కఫ్) జాతీయ సమితి ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇతర దేశాలు, మన దేశంలోని వివిధ ప్రాంతాల మధ్య సాంస్కృతిక సంబంధాలు, స్నేహ బంధాలు పెంపొందించేందుకు కృషి చేస్తామన్నారు. చైనా, వియత్నాం, క్యూబా, లావోస్ మొదలైన దేశాల నుంచి ప్రతినిధులు మన దేశానికి వచ్చి ఇక్కడి వారితో స్నేహ సంబంధాలు కొనసాగిస్తున్నారన్నారు. ఇస్కఫ్ ఏర్పాటు నేపథ్యాన్ని వివరించారు. సంస్థ జాతీయ ప్రధాన కార్యదర్శి బిజయ్ కుమార్ పధిహరి మాట్లాడుతూ నూతన ఆలోచనలతో దేశంలోని అన్ని ప్రాంతాల మధ్య సాంస్కృతిక సత్సంబంధాలు మెరుగవుతాయన్నారు. జాతీయ సమితి సమావేశంలో భాగంగా పలు ముఖ్యమైన తీర్మానాలను ఆమోదించారు. మణిపూర్‌లో జరుగుతున్న హింసను ఆపాలని, స్థానికంగా జరుగుతున్న పరిణామాలపై నిజ నిర్ధారణ కమిటీ అక్కడ పర్యటించాలని తీర్మానం చేశారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ జరగకుండా చూడాలని ప్రత్యేక తీర్మానం చేశారు. ఇస్కఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎం.ఎ.మాధవరావు ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. సమావేశంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, ఒడిశా, పశ్చిమ బెంగాల్, కేరళ, అస్సాం, పంజాబ్, బీహార్, ఉత్తర ప్రదేశ్, మణిపూర్, ఛత్తీస్‌గఢ్, జమ్మూ కాశ్మీర్ తదితర రాష్ట్రాల ప్రతినిధులు హాజరయ్యారు. మాజీ ఎంపీ మిగతా 2లో..

రెడ్‌సెల్యూట్

కా॥ పైడా సత్యనారాయణ
సిఐటియు ప్రధాన కార్యదర్శి, గోపాలపట్నం జోన్

అభ్యుదయపథంలో నడిచిన మీరు... ఎందరినో ఆ దారిన నడిపిన వారు...
ప్రజాహిత సమాజాన్ని కోరిన మీరు... ప్రతిక్షణం అందుకొరకు పోరిన వారు...
కా॥ పైడా సత్యనారాయణ గారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ..

బి.రమణి జోన్ కార్యదర్శి
బి.జగన్ సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు
డి.లావణ్య
బి.అనంతలక్ష్మి
జి.శంకర్రావు
కె.అప్పలనాయుడు
డి.ప్రభాకరరావు
ఎస్.శంకరరావు BHEL
వి.ఆర్.లక్ష్మణరావు BHEL
ఎస్.వి.అప్పారావు
పి.వి.రమణ (ఇంగ్లీష్)
జి.సూర్యప్రకాష్‌రావు
కె.లోకనాధరావు BHEL
కె.వెంకటలక్ష్మి
సిహెచ్.తిరుపతిరావు
పి.విజయలక్ష్మి
జి.గణేష్
జి.శ్రీదేవి
బి.టి.మూర్తి
వై.ఈశ్వరమ్మ రామారావు
పి.జగన్నాధస్వామి BHPV
జి.మంగలక్ష్మి
పి.గోపాలరావు
ఎం.అప్పారావు

సిపిఎం పెందుర్తి జోన్ కమిటీ

శ్రద్ధాంజలి

కా॥ పైడా సత్యనారాయణ
సిఐటియు ప్రధాన కార్యదర్శి, గోపాలపట్నం జోన్

మంచితనం,
ఉన్నతమైన విలువలు
కలిగిన వ్యక్తిగా
అందరి హృదయాలలో
చిరస్థాయిగా నిలిచి,
మీ అకాల మరణం
మాకు తీరని లోటు..
మీకు అరుణాంజలి
ఘటిస్తూ...

భార్య : పైడా సూర్యకాంతం
కుమారుడు : పైడా భానుసత్యప్రసాద్
కోడలు : పైడా పద్మిని
మనుమరాలు పైడా పూర్విక
మరియు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు

కేన్సర్‌పై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి - కలెక్టరేట్ : మంచి ఆహార అలవాట్లతో క్యాన్సర్ దరిచేరకుండా చేయవచ్చని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అభిప్రాయపడ్డారు. ఆదివారం హెచ్‌సిజి క్యాన్సర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో బీచ్ రోడ్డులోని ఎంజిఎం పార్కు నుంచి క్యాన్సర్‌పై అవగాహన కల్పిస్తూ స్త్రీలు బైక్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని మేయర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంచి ఆహార అలవాట్లతోనే క్యాన్సర్‌ను ఎదుర్కొన వచ్చున్నారు. ఆధునిక యుగంలో మనిషి ఫాస్ట్ ఫుడ్‌కు అలవాటు పడి లేనిపోని రోగాలు తెచ్చుకుంటున్నాడన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. హెచ్‌సిజి క్యాన్సర్ హాస్పిటల్ యాజమాన్యం ఫైండ్ టుడే, ఫైట్ టుడే, విన్ టుమారో అనే వినూత్న కార్యక్రమం ద్వారా క్యాన్సర్‌పై ప్రజలకు అవగాహన కల్పిస్తుండటాన్ని అభినందించారు. కార్యక్రమంలో హెచ్‌సిజి క్యాన్సర్ హాస్పిటల్ యాజమాన్యం, సిబ్బంది పాల్గొన్నారు.

బైకు ర్యాలీలో పాల్గొన్న మహిళలు

మొదటి పేజీ తరువాయి..

మాట్లాడుతున్న భానుదేవ్ దత్తా

సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరు

అజీజ్ పాషా, మణిపూర్ మాజీ మంత్రి నారా సింగ్, ఎపి రాష్ట్ర అధ్యక్షులు టిఎస్ సుకుమారన్, రాష్ట్ర ప్రతినిధి జహీనారా, రాష్ట్ర కోశాధికారి సత్యాంజనేయులు, రాష్ట్ర కార్యదర్శి జెవి.ప్రభాకర్, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఎస్.నర్సింహులు, ఉప్పల అప్పలరాజు, ప్రజానాట్యమండలి కోశాధికారి జి.పిచ్చయ్య పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : రహదారి భద్రత విషయంలో నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని టిటిడి మాజీ ఛైర్మన్ వైవి.సుబ్బారెడ్డి అన్నారు. ఆదివారం కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ (సిఐఐ) ఆధ్వర్యంలో ఆర్కే బీచ్ కాళీ మాత గుడి వద్ద రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. దీనికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సెల్ ఫోనులో మాట్లాడుతూ వాహనం నడిపే వారికి జరిమానా విధించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, పోలీసు కమిషనర్ ఎ.రవిశంకర్, తదితరులు పాల్గొన్నారు.

నగరంలో మరోసారి కార్డన్ సెర్చ్

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : డిసిపి - 1 కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నగరంలోని పిఎం.పాలెం, టూ టౌన్, త్రీ టౌన్, ఎంవిపి పోలీసు స్టేషన్ల పరిధిలో శనివారం అర్ధరాత్రి, ఆదివారం తెల్లవారుజామున ఏకకాలంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. బక్కన్న పాలెం, భూపేష్ నగర్, అమన్ నగర్, సిద్దార్ధ్ నగర్, సింహాద్రి నగర్, కెఆర్ఎం కాలనీ ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సరైన ధ్రువపత్రాలు లేని 15 ద్విచక్ర వాహనాలను, రెండు ఆటోలను, ఒక కారును సీజ్ చేశారు. 150 మంది పోలీసులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జిల్లా స్థాయి క్రీడాకారుల ఎంపిక

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఎంఎస్ఆర్‌పి టేబుల్ టెన్నిస్ అకాడమీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి టేబుల్ టెన్నిస్ క్రీడాకారుల ఎంపికను ఆదివారం అక్కయ్యపాలెంలోని అకాడమీలో నిర్వహించారు. వందమంది క్రీడాకారులు హాజరయ్యారు. విశాఖపట్నం డిస్ట్రిక్ట్ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు జెకే.నాయక్, కార్యదర్శి డివిఎస్‌వై.శర్మ, సభ్యులు వి.ధనరాజ్, కె.మురళి, విఎస్ఎన్.మూర్తి పాల్గొని ఎంపిక ప్రక్రియను నిర్వహించారు. పురుషుల విభాగంలో పి.మహీధరవర్మ, పీవీ.మణికుమార్, పిఎంసి రవివర్మ, వై.రోహిత్, ఎస్.సెంథిల్ నాథన్, మహిళల విభాగంలో విజి.సంయుక్త, ఎం.మోహిత గాయత్రి, ఎస్.సవిత శ్రీ ఎంపికయ్యారు అదేవిధంగా అండర్ 17 బాలుర విభాగంలో సిహెచ్.అభిరామ్, బి.హార్దిక్ రామ్, పి.షణ్ముఖరామ్, ఎస్.రిషిత్ ఎంపిక కాగా బాలికల భాగంలో కె.రేణుక సత్య, డి.శ్రీ సాహితీరాజ్, వి.స్నేహిత, ఎం.మోనిత ఎంపికయ్యారు.

ఎంపికైన వారితో సెలక్షన్ కమిటీ సభ్యులు

IN THE HONOURABLE COURT OF THE II ADDL.JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
O S.1970/2022

Between :
State Bank Of India RACPC-II ...**Plaintiff**
And:
Sri Amith Singh ...**Defendant**

SUMMONS TO DEFENDANT

To
Sri Amith Singh,
S/o. Sri Raj Kumar, Qtr No. 133-A, Varunapuri, Mangor Hill, Vasco Da Gama- 403802.

Please take notice that the plaintiff herein filed above suit for Directing the defendants to pay an aggregate sum of Rs.2,81,942/- (Rupees Two Lakhs Eighty One Thousand Nine Hundred and Forty Two only) and for costs and other relief's, the same is posted for your appearance in the above named court **on 18-10-2023 at 10-30 A.M.** in person or through a Pleader duly instructed to answer the questions relating to the above proceedings and in default of your appearance on the aforesaid day, the case will be will be determined in your absence.

// BY ORDER OF THE HONOURABLE COURT //
SMT.B.ANANTHA LAKSHMI
ADVOCATE
Visakhapatnam,
Date :08-10-2023

BEFORE THE CONSUMER DISPUTES REDRESSAL COMMISSION-II AT: VISAKHAPATNEM
I.A. 130/2023 in C.C.278/2021

Between:
The Advocates Association for Social Responsibility And Awareness, Rep. by its Chief Patron, Habeeb Sultan Ali ....Complainant
Smt. Pushpa Latha Pukkella ....Defacto Complainant
And
Authorized Signatory, **MG Motor India Private Limited,** Gurugram, Haryana and 2 others ...Opposite Parties

NOTICE

To,
Opposite Party No.3:
The Manager,
Tristar Auto Agencies (Vizag),
#Plot D6, Industrial Estate,
Marripalem, Visakhapatnam-530018.

The above named complainant has filed C.C.No.278/2021, against the opposite parties to replace a new MG Hector Plus 7 seater select BS6 model car, for the defected/damaged vehicle, To direct the opposite parties to pay an amount of Rs. 3,00,000/- compensation towards mental agony, deficiency of service and for such other relief or reliefs and You are shown as Opposite Party No.3 to the proceedings. Please take notice to the proceedings. Please take notice that the above matter is posted to **22-10-2023** for your appearance before the Hon'ble District Consumer Dispute Redressal Commission-II, VUDA Complex, Siripuram, Visakhapatnam at **10:30** A.M. either yourself in person or by authorized person, failing which the Hon'ble Commission will be proceed with the matter as per law

B. NARASINGA RAO,
HABEEB SULTAN ALI,
B. KAVITHA & P. HYMA
Advocates, Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT : GAJUWAKA
I.A. 1474/2022 in O.S.388/2022

Between :
Bade Narasimha Sekhar &
another ...Petitioner/Plaintiffs
And
M/s.Sandilya General Industries & others ...Respondents/Defendants

NOTICE

To,
R-1: M/s. Sandilya General Industries (Vizag) &
M/s. Nandini Cranes (P) Ltd.,
Rep. by its Proprietor: Sri Shashi Sandilya, Plot No. Special D-4, APICL (Andhra Pradesh Industrial Corporation Ltd) Visakhapatnam, B-Block, Industrial Development Area, Visakhapatnam-12.
R-2: Shashi Sandilya,
S/o. K.V.S. Sandilya,
Hindu, aged 76 years, Rest-do-

Please take notice that the above named petitioner/plaintiffs has instituted the above I.A.1474/2022 against you and the matter stands posted to **30-10-2023** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **30-10-2023** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

A. TULASI RAMESH
CH. VENKATESWARA RAO &
CH.V.S.N. MURTHY
Advocates, Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT : GAJUWAKA
I.A. 1477/2022 in O.S.388/2022

Between :
Bade Narasimha Sekhar &
another ...Petitioner/Plaintiffs
And
M/s. Sandilya General Industries & others ...Respondents/Defendants

NOTICE

To,
R-1: M/s. Sandilya General Industries (Vizag) &
M/s. Nandini Cranes (P) Ltd.,
Rep. by its Proprietor: Sri Shashi Sandilya, Plot No. Special D-4, APICL (Andhra Pradesh Industrial Corporation Ltd) Visakhapatnam, B-Block, Industrial Development Area, Visakhapatnam-12.
R-2: Shashi Sandilya,
S/o. K.V.S. Sandilya,
Hindu, aged 76 years, Rest-do-

Please take notice that the above named petitioner/plaintiffs has instituted the above I.A.1477/2022 against you and the matter stands posted to **30-10-2023** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **30-10-2023** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

A. TULASI RAMESH
CH. VENKATESWARA RAO &
CH.V.S.N. MURTHY
Advocates, Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT: GAJUWAKA
O.S.388/2022

Between :
Bade Narasimha Sekhar &
another ...Plaintiffs
And
M/s. Sandilya General Industries & others ...Defendants

SUMMONS

To,
D-1: M/s. Sandilya General Industries (Vizag) &
M/s. Nandini Cranes (P) Ltd.,
Rep. by its Proprietor: Sri Shashi Sandilya, Plot No. Special D-4, APICL (Andhra Pradesh Industrial Corporation Ltd) Visakhapatnam, B-Block, Industrial Development Area, Visakhapatnam-12.
D-2: Shashi Sandilya,
S/o. K.V.S. Sandilya,
Hindu, aged 76 years, Rest-do-

Please take notice that the above named plaintiffs has instituted the above suit against you and the matter stands posted to **30-10-2023** for your appearance. You are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **30-10-2023** at 10:30 A.M in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

A. TULASI RAMESH
CH. VENKATESWARA RAO &
CH.V.S.N. MURTHY
Advocates, Visakhapatnam.

మహారాజశ్రీ పార్వతీపురం 2వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి వారి కోర్టులో
A.S.17/2022

Between:
గంధవరపు విమల వగైరాలు ......అప్పీలెంట్లు
And:
వెంపటాపు సూరమ్మ వగైరాలు ....రెస్పాండెంట్లు
To:
R.6: కర్రి నారాయణమ్మW/o.అప్పలనాయుడు, డోర్ నెం. 9- 212 శంకర్ నగర్, గాజువాక, విశాఖపట్నం.
R.7: వెంపటాపు అరుణ, D/o.లేటు అప్పారావు, డిటో గ్రామం
R.8: వెంపటాపు సరస్వతి ఉరఫ్ శ్రీదేవి W/o.లేటు వేణుగోపాలరావు, డిటో గ్రామం
R.9: వెంపటాపు భారతి D/o.లేటు వేణుగోపాలరావు, డిటో గ్రామం
R.10: వెంపటాపు రాకేష్ S/o.లేటు వేణుగోపాలరావు, డిటో గ్రామం

పై నెంబరు అప్పీలులో మీకు నోటిసులు అందే నిమిత్తము శ్రీ కోర్టువారు **తేది.29.11.2023**కి వాయిదా వేసియున్నారు. కావున సదరు వాయిదా **తేది ఉదయం 10.30 గం**.లకు పై కోర్టులో హాజరై మీ యొక్క ఆక్షేపణలు స్వయంగాగాని, న్యాయవాది ద్వారాగాని వ్రాతపూర్వకంగా తెలియచేసుకోగలరు. లేని ఎడల మీ పరోక్షమున తీర్మాణము చేయబడునని ఇందు మూలంగా తెలియచేయడమైనది.

//కోర్టువారి ఆర్డర్ ప్రకారం //
అప్పీలెంట్లు తరపు న్యాయవాది
కండాపు ప్రసాదరావు
అడ్వకేట్, బొబ్బిలి,
తే: 9-10.2023 ది Ph.No: 9440127607

IN THE HONOURABLE COURT OF THE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
I.A.146/2023 IN O.S.150/2023

Between:
Palla Appa Rao ...**Plaintiff**
And:
Malla Venkateswara Rao ...**Defendant**

To

NOTICE

Respondent
Malla Venkateswara Rao,
son of Subba Rao, D.No.1-51-8, Plot No.53, Sector-1, MVP Colony, Visakhapatnam.

Please take notice that the above I.A.146/2023 in O.S.150/2023 and the same stands posted to **20-10-2023** for your appearance, and you should attend before the Honourable Court either personally or through an Advocate on the above mentioned date at about **10-30 A.M.** failing which the matter will be decided in your absence.

(By order of the Court)
K.GOVINDA RAJU
Advocate,
Visakhapatnam
Visakhapatnam,
Date :08-10-2023

Summons to the Defendant No.2
IN THE HONOURABLE COURT OF PRL.JR. CIVIL JUDGE AT GAJUWAKA
OS NO.138/2022

Between:
Thati Konda Kasi Visweswara Rao ...**Plaintiff**
1. Neelam Soma Raju
2. Neelam Suryam ...**Defendant 1&2**

రెండవ ప్రతివాదికి సమన్లు

Nelam Suryam W/o Soma Raju
R/o 27-3-103, Srinagar, Gajuwaka, Visakhapatnam-26.

ఇందుమూలంగా పై నుదహరించిన దావాయందు మీరు రెండవ ప్రతివాది అయి ఉన్నారు. ఈ దావానందు తమరికి ఎన్నిసార్లు దావా సమన్లు కోర్టు ద్వారా మరియు రిజిస్టర్డ్ పోస్టు ద్వారా పంపినను, దావా సమన్సు మీ యందు సర్వీసు కానందున, గౌరవనీయులైన గాజువాక ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారు పత్రికా ప్రకటన ద్వారా మీకు సమన్లు జారీ చేసియున్నారు. కావున **తేది.20-10-2023 ఉదయం గం॥ 10.30 ని॥లకు,** గాజువాక ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి కోర్టు వారి యందు, మీరు స్వయంగా గాని, మీరు పూర్తి భోగట్టా ఇచ్చిన వకీలు ద్వారా గాని కోర్టు వారి ఎదుట హాజరు కావలయును. అటుల పై తేదీ నుదహరించిన సమయమునకు హాజరు కాని యెడల మీ పరోక్షంగా పై దావాను తీర్మానించుదురు.

ఇట్లు
A.Murali Mohana Rao
M.Rama Devi
Advocates
గాజువాక
తేదీ. 9.10.2023

శాస్త్ర విజ్ఞానం జీవితంలో భాగమే

ప్రపంచ అంతరిక్ష వారోత్సవాల ముగింపు సభలో డిఆర్‌డిఒ డైరెక్టర్ జనరల్ శ్రీనివాసరావు స్పష్టీకరణ

ముగింపు సభలో మాట్లాడుతున్న డాక్టర్ శ్రీనివాసరావు

ప్రజాశక్తి -తగరపువలస : శాస్త్ర విజ్ఞానం నిత్య జీవితంలో భాగమేనని డిఆర్‌డిఒ డైరెక్టర్ డాక్టర్ వై.శ్రీనివాసరావు తెలిపారు. షార్ - ఇస్రో, రఘు విద్యాసంస్థలు సంయుక్తంగా భీమిలి మండలం రఘు ఇంజినీరింగ్ కళాశాల వేదికగా ఇటీవల ప్రారంభమైన ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు ఆదివారంతో ముగిశాయి. ముగింపు సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ, శాటిలైట్ టెక్నాలజీ నేడు మానవ జీవన ప్రయాణాన్ని మార్చేసిందన్నారు. శాస్త్ర విజ్ఞానం నిత్య జీవితంతో ముడిపడి ఉందని నొక్కి చెప్పారు. స్టార్టప్ రంగంలో యువత రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. స్టార్టప్ ఇండియాతో భారత ప్రభుత్వం యువతను ఆవిష్కర్తలుగా, పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దు తున్నట్లు పేర్కొన్నారు. టెలిఫోన్‌లో వచ్చిన అనేక మార్పులకు కారణమైన శాటిలైట్ విజ్ఞాన ఉపయోగాలను వివరించారు.

ప్రపంచ అంతరిక్ష వారోత్సవాల్లో పాల్గొన్న విద్యార్థుల ప్రతిభ, వారి సృజనాత్మకత ఎంతో అద్భుతంగా ఉందని షార్ శాస్త్ర వేత్త, విశాఖ రీజియన్ కార్యక్రమ నిర్వహణ సబ్ కమిటీ చైర్మన్ జి.అప్పన్న అన్నారు. కొన్ని సందర్భాల్లో విద్యార్థుల ఆలోచనలు మమ్మల్ని ఒకింత ఆలోచింప జేసేవిగా ఉన్నాయని తెలిపారు. ఈ తరహా వారోత్సవాలను ఎపితో పాటు ఒడిశా, తమిళనాడు లోని పలు ప్రాంతాల్లో నిర్వహించామని చెప్పారు.

యువత నుంచి ఈ కార్యక్రమానికి అనూహ్య స్పందన వచ్చిందని రఘు విద్యా సంస్థల చైర్మన్ కలిదిండి రఘు అన్నారు. కార్యక్రమంలో భాగమైన షార్ శాస్త్ర వేత్తలకు ధన్యవాదాలు తెలిపారు. షార్ ఎస్ఒఎస్ఇ చీఫ్ జనరల్ మేనేజర్ పి వెంకటరెడ్డి మాట్లాడుతూ, అంతరిక్షంలో అపూర్వ విజయాలు ఇటీవల కాలంలో భారత్ సొంతం చేసుకుందన్నారు. చంద్రయాన్, ఆదిత్య ప్రయోగ విజయాలు భారత్ అంతరిక్ష పరిశోధన శక్తిని చాటాయని చెప్పారు. దేశ యువతలో అంతరిక్ష విజ్ఞానం పట్ల ఆశక్తి, ఉత్సుకత పెరుగుతున్నాయన్నారు. ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించిన రఘు ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యాన్ని అభినందించారు. షార్ తరపున రఘు విద్యా సంస్థల చైర్మన్ కలిదిండి రఘుకు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో షార్ ప్రతినిధి హరికృష్ణ, ఎన్ఎస్‌టిఎల్ శాస్త్రవేత్త ఆర్‌విఎస్ సుబ్రహ్మణ్యం, శ్రీధర్, షార్ శాస్త్రవేత్తలు, రఘు ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన అంతరిక్ష విజ్ఞాన, వైజ్ఞానిక ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది.

భారత అంతరిక్ష పితా మహులు విక్రమ్ సారా భాయ్ చేసిన కృషి, రాకెట్ల తయారీ, స్పేస్ మిషన్, లిక్విడ్ స్టేజెస్ ఆఫ్ రాకెట్స్, లూనార్ వెహికల్స్, శాటిలైట్లు పని చేసే విధానం, భారతీయ కమ్యూనికేషన్ శాటిలైట్ల పని తీరు, ప్రజలకు ఉపయుక్తంగా శాటిలైట్లు నిలుస్తున్న పద్ధతులను ప్రదర్శన ద్వారా వివరించారు. ప్రదర్శించిన శాటిలైట్లు, రాకెట్ల నమూనాలు విద్యార్థులకు ఎంతో ఆసక్తిని కలిగించాయి. రఘు ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థిని శాస్త్రీయ నృత్య ప్రదర్శన అందరినీ అలరించింది.

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ఫిలాటెలీపై క్విజ్ పోటీలు

ప్రజాశక్తి- పిఎం పాలెం : చంద్రంపాలెం పాఠశాలలో పోస్టల్ శాఖ ఆధ్వర్యాన దీన్ దయాల్ స్పర్శ్ యోజన ఫిలాటెలీ క్విజ్ పరీక్షలు ఆదివారం నిర్వహించారు. విశాఖ డివిజన్ సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీస్ ఆర్.రాహుల్ పర్యవేక్షణలో పరీక్ష సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంపొందించేందుకు, పోస్టల్ శాఖలో రకరకాల స్టాంపులపై అవగాహన కల్పించేందుకు ఫిలాటెలీ క్విజ్ పేరిట పరీక్షలు దేశం మొత్తం నిర్వహిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా 6 నుంచి 9వ తరగతి విద్యార్థులు 428 మందికి అవకాశం కల్పించామని చెప్పారు. ప్రస్తుతం జరిగిన లెవెల్ -1 పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎంపికైన వారిలో 160 మందిని ఎంపిక చేసి లెవెల్ -2కు పంపిస్తామని వెల్లడించారు. లెవెల్-2లో 16 రకాల పోస్టల్ స్టాంపులపై నాలుగైదు పేజీలు మించకుండా వాటి వివరాలను చక్కగా రాసిన వారిలో తరగతికి 10 మందిని చొప్పున 40 మందిని ఎంపిక చేస్తామని చెప్పారు. వీరికి ప్రోత్సాహంగా నెలకు రూ.500 చొప్పున ఏడాదికి రూ.6 వేలు స్కాలర్‌షిప్ అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖ డివిజన్ పోస్టల్ అసిస్టెంట్ సూపరింటెండెంట్, పోస్టల్ ఇన్‌స్పెక్టర్లు, పోస్టు మాస్టర్లు, సబ్ పోస్టు మాస్టర్లు పాల్గొన్నారు.

నిరుపేదలకు సాయం

ప్రజాశక్తి -తగరపువలస : టీచర్స్ హెల్ప్ గ్రూప్ ఆధ్వర్యాన శంకర్ ఫ్యాషన్స్ అధినేత శంకర్ ఆర్థిక సాయంతో ఆదివారం స్థానికంగా ఉన్న సుమారు 50 మంది పేదలకు చీరలు, ఫాంట్లు, షర్టులు, ఆహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ హెల్ప్ గ్రూప్ వ్యవస్థాపక అధ్యక్షులు మరగడ రామకృష్ణ, సభ్యులు కె ముత్యాలరావు, పి.శ్రీనివాసరావు, శ్యామలాంబ, దేవి తదితరులు పాల్గొన్నారు.

10న దేవస్థానం భూముల కౌలు వేలం

ప్రజాశక్తి-పద్మనాభం : మండలంలోని అనంతవరం గ్రామ సచివాలయంలో ఈ నెల 10వ తేదీన రామాలయం, శ్రీనారాయణేశ్వర స్వామి దేవస్థానం భూములను కౌలుకు సాగు చేయుటకు వేలం పాటకు అధికారులు ఏర్పాటుచేశారు. ఈ వేలం పాటలో పాల్గొనదలచిన వారు దేవస్థానం నిర్ణయించిన ధరావత్తు సొమ్ము ముందుగా చెల్లించాలని తెలిపారు. ఈ పాట కాలపరిమితి 2023 అక్టోబర్ నుంచి 2026 మార్చి 31 వరకు చెల్లుబాటులో ఉంటుందని వివరించారు.

ఆనందపురం హైవేపై మార్గదర్శకాలు

ప్రజాశక్తి -ఆనందపురం : ప్రయాణంలో వాహనదారుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఆనందపురం వై జంక్షన్ వంతెనపై చెక్‌పోస్టు వద్ద డిసిపి, ఎసిపి ఆదేశాల మేరకు మార్గదర్శకాలు ఏర్పాటు చేశామని ట్రాఫిక్ ఎస్ఐ రఘురాం తెలిపారు. విజయనగరం నుంచి వచ్చే వాహనాలు ఆనందపురం బ్రిడ్జిపై నుంచి విశాఖపట్నం వెళ్లాలంటే ఇదివరకు బ్రిడ్జి పైన వై జంక్షన్ వద్ద గమ్యం తెలియక వేరే రూటు వెళ్లిపోతుండడంతో వారికోసం చెక్‌పోస్టు వద్ద మార్గదర్శక బోర్డులు ఏర్పాటు చేశారు. విశాఖపట్నం అనకాపల్లి వెళ్లే మార్గాలను తెలియజేస్తూ బోర్డులు ఏర్పాటు చేశారు.

జూలో ముగిసిన వన్యప్రాణి వారోత్సవాలు

ప్రజాశక్తి - ఆరిలోవ : ఇందిరాగాంధీ జంతు ప్రదర్శనశాల ఆధ్వర్యాన ఈ నెల 2 నుంచి ప్రారంభమైన 69వ వన్యప్రాణి వారోత్సవాలు ఆదివారంతో ముగిశాయి. ముగింపు వారోత్సవాల్లో భాగంగా విశాఖ ట్రైల్ రన్నింగ్ అసోసియేషన్ సహకారంతో ఆదివారం తెల్లవారు జామున వైజాగ్ హాఫ్ మారథాన్ రన్నింగ్ పోటీలు నిర్వహించారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు వివిధ విభాగాలలో సుమారు 600 మంది ఈ మారథాన్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జూ పార్కులో ఏర్పాటుచేసిన ముగింపు కార్యక్రమంలో జూ క్యూరేటర్ డాక్టర్ నందనీ సలారియా మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించాల్సిన బాధ్యత విధిగా తీసుకోవాలన్నారు. వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి ఆమె బహుమతులు, పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిఎఫ్ మంగమ్మ, అసిస్టెంట్ క్యూరేటర్ గోపి, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ భారతి, జూ ఎడ్యుకేషన్ బృందం సభ్యులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న నందనీ సలారియా

గీతం మూట్‌కోర్టు పోటీల విజేత క్రీస్ట్ వర్శిటీ

ప్రజాశక్తి-మధురవాడ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ లా ఆధ్వర్యాన నాలుగు రోజులుగా జరుగుతున్న జాతీయ స్థాయి మూట్ కోర్టు పోటీలు ఆదివారం ముగిశాయి. గీతం మూట్, అడ్వకసీ కమిటీ ఆధ్వర్యాన గీతం వ్యవస్థాపక అధ్యక్షులు కీర్తిశేషులు డాక్టర్ ఎమ్‌వివిఎస్.మూర్తి పేరుతో ఈ పోటీలను వర్చ్యువల్ విధానంలో ప్రముఖ న్యాయ నిపుణుల పర్యవేక్షణలో నిర్వహించారు. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన 34కి పైగా ప్రముఖ న్యాయ విశ్వవిద్యాలయాల నుంచి దాదాపు 400 మంది న్యాయ విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. ఈ పోటీలలో అత్యంత ప్రతిభను కనబరిచిన బెంగళూరు కు చెందిన క్రీస్ట్ డీమ్డ్ విశ్వవిద్యాలయం జట్టు ప్రథమ స్థానంలో, వివేకానంద స్కూల్ ఆఫ్ లా ద్వితీయ స్థానంలో నిలిచాయి. బెస్ట్ రీసెర్చర్‌గా ఓపి జిందాల్ గ్లోబల్ యూనివర్శిటీ విద్యార్థిని ఆకృతి సింగ్, బెస్ట్ స్పీకర్‌గా అదితి శర్మ ఎంపికయ్యారు. బెస్ట్ మెమోరియల్‌గా వివేకానంద స్కూల్ ఆఫ్ లా జట్టు ఎంపికైంది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణా హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చల్లా కోదండరామ్ మాట్లాడుతూ, పేటెంట్ చట్టాలకు ప్రాధాన్యత పెరుగుతున్న నేపథ్యంలో యువత లోతైన అవగాహన కలిగి ఉండాలన్నారు. సైన్స్ పరిజ్ఞానం ఉండటం అదనపు అర్హత అని చెప్పారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మాజీ సంయుక్త కార్యదర్శి డాక్టర్ జిఆర్.రాఘవేందర్, గీతం న్యాయ కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ అనితారావు, మూట్ కోర్టు పోటీ నిర్వహణ కమిటీ కన్వీనర్ వర్ధమాన్ పాల్గొన్నారు.

ముహూర్తపు రాటను ప్రతిష్టిస్తున్న భక్తులు

ఎర్నిదుర్గ మహంకాళి నవరాత్రి మహోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి - ఆరిలోవ : పెదగదిలి, సాలిపేట, ఈశ్వరిదేవినగర్‌లో ఎర్నిదుర్గ మహంకాళి నవరాత్రి మహోత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. అమ్మవారి పీఠాధిపతి అభిరామ్ భవాని ఆధ్వర్యాన ముహూర్తపు రాటను ప్రతిష్టించారు. అమ్మవారి పీఠాధిపతి అభిరామ్ మాట్లాడుతూ, ఈ నెల 15 నుంచి 24వర తేదీ వరకు అమ్మవారికి ప్రతి రోజూ విశేష పూజ, అభిషేకాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి రోజూ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ నెల 29వ తేదీన ఊరేగింపు ఉంటుందని తెలిపారు. ఈ నెల 22న మధ్యాహ్నం అన్నసమారాధన కార్యక్రమం ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృతిక విభాగం డైరెక్టర్ ధూళి రఘు, స్థానిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి 48వ వార్డు పల్నాటి కాలనీ చెందిన శ్రీసాయిలక్ష్మీగణపతి కోలాటం బృందానికి వైసిపి రాష్ట్ర కార్యదర్శి, చోడవరం నియోజకవర్గ పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు ఆదివారం ఆర్థిక సాయం అందించారు. బాలయ్యశాస్త్రి లే-అవుట్‌లోని తన నివాసంలో కోలాటం బృందం అధ్యక్షుడు జె.అప్పారావు, సభ్యులు లాలం పార్వతి, పైల వరలక్ష్మికి రూ.20 వేలు అందజేశారు.

కోలాటం బృంద సభ్యులకు ఆర్థిక సహకారం అందిస్తున్న చొక్కాకుల వెంకటరావు

భూసర్వే చేశారు.. పట్టాలు మరిచారు...

బోని గ్రామస్తుల ఆందోళన

ప్రజాశక్తి -ఆనందపురం : ఆనందపురం మండలం బోని పంచాయతీలో రైతులకు రెండేళ్ల క్రితం సుమారు 132 ఎకరాలు ఇనామి భూమికి సర్వే జరిపారు. సుమారు 250 మందికి పట్టాలు ఇవ్వాల్సి ఉంది. రెండేళ్ల గడిచినా పట్టాదారు పాస్ పుస్తకాలు గానీ, ఎటువంటి ఆధారాలు కానీ ఇవ్వలేదని రైతులు శనివారం జరిగిన జగనన్న సురక్ష ఆరోగ్య కార్యక్రమంలో భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు దృష్టికి తీసుకొచ్చారు. మరో ఆరు నెలల్లో ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో సర్వే చేసిన వాటికి కూడా పాస్ పుస్తకాలు ఇవ్వక కాలయాపన చేస్తారేమోనని రైతులు భయందోళనలో ఉన్నారు. ఎన్నికల కోడ్ రాకముందే ఇనాం భూములకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇచ్చి, రైతు సంక్షేమ పథకాలు అమలయ్యేలా చూడాలని రైతులు కళ్ల ఎల్లమ్మ నాయుడు, ఉప్పల ఉదయభాను, బుగత సూరి తదితరులు ఎమ్మెల్యేను కోరారు.

వైజాగ్ ఫిల్మ్ సొసైటీ సేవలు అభినందనీయం

సీతమ్మధార : వైజాగ్ ఫిల్మ్ సొసైటీ సేవలు అభినందనీయమని సినీ దర్శకుడు మహా వెంకటేష్ (కేరాఫ్ కంచరపాలెం) పేర్కొన్నారు. వైజాగ్ ఫిల్మ్ సొసైటీ వార్షిక సమావేశం ఆదివారం బుల్లయ్యకళాశాలలోని గాంధీ సెంటర్‌లో ఆచార్య ఎన్ఎడి పాల్ అధ్యక్షతన నిర్వహించారు. మహా వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రపంచ సినిమాలను నగర ప్రజలకు వైజాగ్ ఫిల్మ్ సొసైటీ చూపిస్తోందన్నారు. నగరానికి చెందిన తాను వైజాగ్ ఫిల్మ్ సొసైటీ ప్రదర్శించిన సినిమాలను చూడటం ద్వారానే దర్శకత్వం పట్ల మక్కువ పెరిగిందని తెలిపారు. సామాజిక బాధ్యతతో సినిమాలు తీస్తున్నానని తెలిపారు. తాను క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా, పూజా కొల్లూరు దర్శకత్వంలో తీసిన మార్టిన్ లూథర్ కింగ్ తెలుగు సినిమా ఈ నెల 27వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా విడుదలవుతుందని చెప్పారు. నరవ ప్రకాశరావు కోరిక మేరకు త్వరలో ఫిల్మ్ మేకింగ్ వర్క్ షాప్ విశాఖలో నిర్వహిస్తానని చెప్పారు.

ఏపిలో సేవ్ డెమోక్రసీ

ప్రజాశక్తి-సీతమ్మధార : గల్లీ నుంచి ఢిల్లీ దాకా అందరి నోటా సేవ్ డెమోక్రసీ ఇన్ ఆంధ్రప్రదేశ్ అని వినిపిస్తోందని తెలుగుదేశం యువ నాయకుడు ఆడారి కిషోర్ కుమార్ పేర్కొన్నారు. రామాటాకీస్ వద్ద గల అంబేద్కర్ భవనంలో ఆదివారం 'డెమోక్రసీ ఇన్ డేంజర్'పై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో వైసిపి అరాచక పాలనను వ్యతిరేకిస్తూ ఎపి వ్యాప్తంగా రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో గత నాలుగున్నర సంవత్సరాలుగా గతి తప్పిన ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన అవసరముందన్నారు. మొట్ట మొదటగా విశాఖ పట్నంలో తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా ప్రధాన నగరాల్లో ఈ సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. ఉత్తర నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ, ప్రజలు, ప్రతిపక్షాలపై వైసిపి కక్ష పూరిత పాలన సాగిస్తోందని విమర్శించారు. జనసేన పార్టీ నేత శివశంకర్ మాట్లాడుతూ, జనసేన పార్టీ పేరు చెబితే అధికార పార్టీకి నిద్ర పట్టడం లేదన్నారు. కార్యక్రమంలోపాలేటి పెంటారావు, విళ్ల రామ్మోహన్‌కుమార్, కారెం వినయ్‌ప్రకాష్, మమత, పెద్దాడ రమణ, జేటి రామారావు, తదితరులు పాల్గొన్నారు

క్రీడాకారులకు రాగిజావ పంపిణీ

ప్రజాశక్తి- ములగాడ : ఏకో ఫ్రెండ్లీ అసోసియేషన్ సౌజన్యంతో సరగడం పత్నీరావు ఆర్థిక సహకారంతో ఆదివారం తెల్లవారుజామున 60వ వార్డు పరిధి గుల్లలపాలెం వాకర్స్ పార్క్ క్రీడా మైదానంలో వ్యాయామదారులకు రాగి జావ, తాగునీరు అందించారు. ఈ సందర్భంగా సరగడం పత్నీరావు మాట్లాడుతూ, క్రీడాకారులను ప్రతి ఒక్కరూ ఆదరించాలన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో క్రీడలకు ఎంతో ప్రాధాన్య ఇస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శ్రీనివాసరావు, కటారి శ్రీనివాసరెడ్డి, ఎంవి.శంకర్రావు, వైసిపి నాయకులు కొళ్ల నూకరెడ్డి, మనోహర్, చంటి, సోమేష్, సత్యనారాయణ, వాసుదేవరావు, ప్రసాద్, నాయర్, పాల్గొన్నారు.

'జనసేన సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి'

ప్రజాశక్తి-పెందుర్తి : జనసేన సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆ పార్టీ నాయకులు పంచకర్ల రమేష్‌బాబు సూచించారు. మండలంలోని బొడ్డునాయుడుపాలెంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైసిపి అరాచకాలను వచ్చే ఆరు నెలల్లో ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సోమశేఖర్, నాయుడు, రమణ పాల్గొన్నారు.

ఎల్‌బి.నగర్‌లో ఉచిత దంత శిబిరం

ప్రజాశక్తి -గాజువాక : శ్రీ లక్ష్మీ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యాన వి.డెంటల్ మల్టీస్పెషాల్టీ హాస్పిటల్ సహకారంతో జివిఎంసి 70వ వార్డు పరిధి ఎల్‌బి.నగర్‌లో ఆదివారం ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. వంద మందికి తనిఖీలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు సూరిబాబు మాట్లాడుతూ, భవిష్యత్తులో మరిన్ని వైద్య శిబిరాలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వి.రాజారావు, సీతిన అప్పారావు, కెవిఎస్.నాయుడు, జోజి బాబు, వినాయక ఉత్సవ కమిటీ ప్రెసిడెంట్ గణేష్, ఎస్.చిరంజీవి, సీతిన శీను, పిట్ట సూరిబాబు, పి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

దంతపరీక్షలు చేస్తున్న వైద్యులు

ప్రపంచ బ్యాంకు షరతులకు తలొగ్గి..

పాఠశాలలు మూయొద్దు

ప్రజాశక్తి- సీతమ్మధార : పేదలు అభివృద్ధి చెందాలంటే విద్యే మూలమని, ప్రపంచ బ్యాంకు నిబంధనలకు తలొగ్గి పాఠశాలలను మూయొద్దని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీ సంక్షేమ సంఘం సౌజన్యంతో ఆదివారం పౌర గ్రంథాలయంలో విద్యారంగ పరిరక్షణ సదస్సు నిర్వహించారు. సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు సానబోయిన రామారావు అధ్యక్షతన, రాష్ట్ర కన్వీనర్ కట్టా మల్లేశ్వరరావు పర్యవేక్షణలో సాగిన సదస్సులో విద్యను ధ్వంసం చేస్తున్న 117 జిఒను రద్దు చేయాలని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 50 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని, ఏకోపాధ్యాయ పాఠశాలల్లో ఉపాధ్యాయులను నియమించాలని, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని తీర్మానించి ఏకగ్రీవంగా ఆమోదించారు.

అనంతరం ముఖ్యఅతిథి, దళితసేన అధ్యక్షుడు జెబి.రాజు మాట్లాడుతూ, పాఠశాలల విలీనం పేరుతో స్కూళ్లు మూసివేయడం విరమించుకోవాలని, లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఓట్ల కోసం విద్యా వ్యవస్థను పాడు చేయవద్దని కోరారు. గ్రామాల్లో విద్యార్థులు ఉన్నారని అయినా అక్కడి స్కూళ్లను ఎత్తివేస్తున్నారని, దీనివల్ల ప్రభుత్వ విద్యకు పేదలు దూరమవుతారని ఆందోళన వ్యక్తం చేశారు. పేదలు అందుబాటులో ఉన్న పాఠశాలలను ఎలా మూసివేస్తారని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, జగన్ పాలనలో కోవిడ్ తర్వాత 13 లక్షల మంది విద్యార్థులు చదువు మానేశారని వివరించారు. ఏ జిల్లాలో ఎన్ని స్కూళ్లు మూతపడ్డాయో వివరించారు. సానబోయిన రామారావు మాట్లాడుతూ, జాతీయ నూతన విద్యా విధానం పేరుతో 3,4,5, తరగతులను హైస్కూలులో విలీనం చేయడంవల్ల పాఠశాలల్లో గందరగోళం నెలకొందన్నారు. కట్టా మల్లేశ్వరరావు మాట్లాడుతూ, 117 జిఒ ద్వారా విద్యార్థుల సంఖ్యను సాకుగా చూపి స్కూళ్లను తొలగించి ఉపాధ్యాయ సిబ్బందిని సర్దుబాటు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సంఘం వైస్ చైర్మన్ ఎల్‌వి.ప్రసాదరావు మాట్లాడుతూ ప్రభుత్వ విద్య పేదలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు బి.జార్జిఆంటోని, మట్టపర్తి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఐ.వెంకటేశ్వరరావు

'మానసిక ఆరోగ్యం అందరి హక్కు'పై సదస్సు



విజయ్‌గోపాల్‌ను సత్కరిస్తున్న డాక్టర్ ఎన్ఎన్.రాజు, డాక్టర్ నిహాల్

ప్రజాశక్తి-సీతమ్మధార : ప్రపంచ మానసిక వారోత్సవాలు సందర్భంగా మానసిక ఆరోగ్యం అందరి హక్కు అనే నినాదంపై అవగాహన కలిగించే ఉద్దేశంతో కౌన్సల్య కౌన్సిలింగ్ సెంటర్ ఆధ్వర్యాన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మానసిక ఆసుపత్రి పూర్వ పర్యవేక్షకులు డాక్టర్ విజయ్ గోపాల్ హాజరై మాట్లాడారు. ప్రతి వ్యక్తి మానసికంగా, శారీరకంగా, సామాజిక ఆరోగ్యం సమూలంగా ఉన్నప్పుడే జీవితం సాఫీగా సాగుతుందన్నారు. మానసిక ఆరోగ్యం సరిగా లేకుంటే, సమాజంలో ఆత్మహత్యలు, మద్యానికి, ఇతర మత్తు పదార్థాలకు బానిసత్వం కావడం, వివిధ రకాల భ్రమలకులోనై వింతగా ప్రవర్తించడం తదితరాలు చోటుచేసుకుంటాయని వివరించారు. ఇటీవల కాలంలో మొబైల్ గేమింగ్ పెద్ద సవాల్‌గా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సల్య కౌన్సిలింగ్ పర్యవేక్షకులు డాక్టర్ నిహాల్, ప్రభుత్వ మానసిక వైద్యశాల పూర్వ సూపరింటెండెంట్ డాక్టర్ ఎన్ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

మే నుంచి వాలంటీర్లకు అందని జీతాలు

ప్రజాశక్తి-పద్మనాభం : మండలంలోని విలాస్‌ఖాన్‌పాలెం పంచాయతీలో పనిచేస్తున్న ఏడుగురు వాలంటీర్లకు 5 నెలలుగా జీతాలు అందడంలేదు. మండలంలోని అన్ని పంచాయతీలకు చెందిన వాలంటీర్లకు ప్రతి నెలా అందుతున్నా తమకు మాత్రం రావడంలేదని విలాస్‌ఖాన్‌పాలెం గ్రామ వాలంటీర్లు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఎన్నికలు ప్రకటన వస్తే కోడ్ ఉందని అసలు ఇవ్వక పోవచ్చని ఆందోళన చెందుతున్నారు. ఈ విషయాన్ని ఎంపిటిసి సభ్యులు బోని సావిత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఎంపిడిఒ ఎం.విజయకుమార్ దృష్టికి కూడా తీసుకెళ్లడంతో ఆయన స్పందించి పరిశీలించారు. ఈ ఏడాదిలో జనవరి నుంచి ఇప్పటి వరకు ముగ్గురు గ్రామ కార్యదర్శిలు బదిలీలు కావడంతో వీరి యొక్క డేటాను అప్‌లోడు చేయక జీతాలు నిలిచి పోయాయని తెలిపారు ఈ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

చిత్రకళపై అవగాహన అవసరం

ప్రజాశక్తి -ములగాడ : చిత్రకళపై ప్రతి విద్యార్థికీ అవగాహన అవసరమని సిఐఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండర్ వినోద్‌కుమార్ బెస్ట్ పేర్కొన్నారు. ఆదివారం హెచ్‌పిసిఎల్ సిఐఎస్ఎఫ్ క్వార్టర్స్‌లో సిఐఎస్ఎఫ్ విద్యార్థులకు చిత్రకళపై మాస్టర్ సిహెచ్ భాస్కరరావు ఆధ్వర్యాన అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అసిస్టెంట్ కమాండర్ వినోద్ కుమార్ బెస్ట్ మాట్లాడుతూ, సిఐఎస్ఎఫ్ కుటుంబ సభ్యుల్లో విద్యార్థులకు చిత్రకళపై అవగాహన కల్పించేందుకు భాస్కరరావు చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సిఐఎస్ఎఫ్ కుటుంబీకుల విద్యార్థులు, తల్లిదండ్రులు, అధికారులు పాల్గొన్నారు.

చిత్రకళపై అవగాహన సదస్సులో పాల్గొన్న విద్యార్థులు

బిఆర్‌టిఎస్ రోడ్డు పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-పెందుర్తి: ఆర్ఆర్.వెంకటాపురం నుంచి పెందుర్తి వరకు బిఆర్‌టిఎస్ రోడ్డు పనులకు ఆదివారం వేపగుంట, పెందుర్తి కూడలిలో ఎమ్మెల్యే అదీప్ రాజ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జివిఎంసి నిధులు సుమారు రూ.10 కోట్లతో బిఆర్‌టిఎస్ రోడ్డు, డ్రెయినేజీలకు కేటాయించడం ఆనందం ఉందన్నారు. ఆర్ఆర్ వెంకటాపురం నుంచి చినముసిడివాడ వరకు సుమారు రూ.4 కోట్లు, చినముసిడివాడ నుంచి పెందుర్తి జంక్షన్ వరకు రూ.1.56 కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. సుమారు రూ.1.93 కోట్లతో పెందుర్తి జంక్షన్ నుంచి అయ్యప్ప స్వామి గుడి వరకు డ్రెయినేజీ పనులకు, పెందుర్తి జంక్షన్ నుంచి రైల్వే బ్రిడ్జి స్టేషన్ వరకు రూ.1.98 కోట్ల కేటాయించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, కార్పొరేటర్ ముమ్మన దేముడు, నాయకులు ఆదిరెడ్డి మురళి, దాసరి సత్తిబాబు, నక్క కనకరాజు, వినోద్, బల్ల రాంబాబు, శరగడం నరసింహమూర్తి, గొర్ల రామనాయుడు పాల్గొన్నారు.

టెన్నిస్ క్రీడాకారులకు ఘన స్వాగతం

ప్రజాశక్తి-సీతమ్మధార : దక్షిణాఫ్రికాల్లో ఐదవ జూనియర్ ప్రపంచ కప్ టెన్ని కాయిట్ ఛాంపియన్‌షిప్‌లో బంగారు పతకం సాధించిన క్రీడాకారులకు విమానాశ్రయంలో టిడిపి యువ నాయకుడు ఆడారి కిశోర్‌కుమార్ ఘన స్వాగతం పలికారు. వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ టీమ్‌లో ఆంధ్రప్రదేశ్ నుంచి పాల్గొన్న పిజెఎమ్‌డి రామారావు, జి.హేమమాధురి, వి.వినయ్ కుమార్, ఆర్.రేణుక విజయం సాధించారు. ఇండియన్ జూనియర్ టీం డబుల్స్ బాయ్స్ గోల్డ్, గర్ల్స్ గోల్డ్, బ్రాంజ్, వ్యక్తిగత విభాగంలో గర్ల్స్ సింగిల్స్ బ్రాంజ్ సైతం గెలుచుకున్నారని కిశోర్‌కుమార్ తెలిపారు.

'జర్నలిస్టుల సంక్షేమానికి అండగా ఉంటాం'

ప్రజాశక్తి-సీతమ్మధార : జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం తరుపున అన్ని విధాలా అండగా ఉంటామని ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె.రాజు చెప్పారు. ఇటీవల నూతనంగా ఏర్పడిన మాధవధార జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు ఆదివారం కెకె.రాజును ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనను సత్కరించారు. ఈ సందర్భంగా కెకె.రాజు మాట్లాడుతూ, జర్నలిస్టులకు సహాయం చేసేందుకు ప్రభుత్వం సుముఖంగా ఉందని చెప్పారు. జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులను కెకె రాజు సత్కరించారు.

ఉద్యోగుల సహకారంతోనే పోర్టు అభివృద్ధి

ప్రజాశక్తి -మాధవధార : ఉద్యోగుల సహకారంతోనే పోర్టు ఎంతో అభివృద్ధి చెందిందని విశాఖపట్నం పోర్టు మాజీ ట్రస్టీ బిసిహెచ్.మసేను చెప్పారు. సీతారామ కళ్యాణ మండపంలో విశాఖపట్నం పోర్ట్ ట్రస్టు 90వ ఆవిర్భావ దినోత్సవాన్ని హార్బర్ అండ్ పోర్ట్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యాన నిర్వహించారు. ఈ సందర్భంగా బిసిహెచ్ మసేను మాట్లాడుతూ, ఎంతో చరిత్ర ఉన్న విశాఖపట్నం పోర్టును ప్రయివేటు పరం చేసేందుకు బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. బెర్తులను బహుళ జాతి కంపెనీలకు దారా దత్తం చేస్తున్నారని మండిపడ్డారు. విశాఖపట్నం పోర్టును కాపాడుకునేందుకు ప్రతి ఉద్యోగీ ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా సినీ డైరెక్టర్ కె.వెంకటేశ్వరరావును ఘనంగా సన్మానించారు. అనంతరం సత్య హరిచంద్ర పద్య నాటకాన్ని ప్రదర్శించారు. హార్బర్ అండ్ పోర్టు పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చౌదరి అప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి రాజేంద్రప్రసాద్, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

వెలుగు విఒఎల సమస్యలపై
10, 11 తేదీల్లో 36 గంటల నిరసన

ప్రజాశక్తి- అనకాపల్లి : వైఎస్ఆర్ క్రాంతి పథకంలో పనిచేస్తున్న వెలుగు విఒఎలు మూడేళ్లకు మించి పనిచేయరాదనే సర్క్యులర్‌ను రద్దు చేయాలని, హెచ్ఆర్ పాలసీ అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ ఈనెల 10, 11 తేదీల్లో అనకాపల్లి జిల్లా కలెక్టరేట్ వద్ద 36 గంటల నిరవధిక ఆందోళన నిర్వహిస్తున్నట్లు ఎపి వెలుగు విఒఎ (యానిమేటర్స్) ఉద్యోగుల సంఘం (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ రూపాదేవి తెలిపారు. ఆదివారం అనకాపల్లి సిఐటియు కార్యాలయంలో ఆందోళనకు సంబంధించిన పోస్టరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,వెలుగు విఒఎలకు గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం, సంవత్సరాల తరబడి టెక్నికల్ సమస్యలతో నిలిచిన బకాయి వేతనాలు చెల్లించాలని, మహిళా మార్టు, కోళ్లు , మొక్కలు పేరుతో టార్గట్లు రద్దు చేయాలని కోరారు జగన్ ప్రభుత్వం వచ్చిన వెంటనే 18 ఏళ్లగా పనిచేస్తున్న విఒఎలు మూడు సంవత్సరాల మించి పని చేయరాదని సర్క్యులర్ నెంబర్ 64ని విడుదల చేసి ఉద్యోగులందరిలో అభద్రతా భావాన్ని కల్పించారన్నారు. ఏళ్ల తరబడి పనిచేస్తున్న వివోఏలకు కనీసం హెచ్ఆర్ పాలసీ లేకుండా ఉద్యోగ భద్రత లేకుండా పనిచేస్తున్నారన్నారు. యాప్ వర్కు సంబంధించి మొబైల్ ప్రభుత్వమే ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లి ప్రభుత్వానికి ఎంతో సేవలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాలు కూడా అమలు చేయలేదన్నారు. ప్రభుత్వ అప్పజెప్పే అనేక పనులు చేస్తున్న విఒఎలు తీవ్ర పనిఒత్తిడికి లోనవుతూ ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఉన్న పనులకు అదనంగా విత్తనాలు, కోళ్లు, మొక్కలు, మహిళా మార్టులో సరుకులు కొనుగోలు వంటి టార్గెట్లు ఇచ్చి అధికారులు మరింత పనిఒత్తిడి పెంచుతున్నారన్నారు. సమస్యల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 10 , 11 తేదీల్లో కలెక్టరేట్ వద్ద 36 గంటల నిరవధిక ఆందోళనలో విఒఎలంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు వివి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు కె. సూరిబాబు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న సిఐటియు నేతలు, వెలుగు విఒఎలు

డ్రెయినేజీ పనులకు శంకుస్థాపన

శంకుస్థాపన చేస్తున్న ఎంపిపి జయలక్ష్మి

ప్రజాశక్తి- మునగపాక రూరల్: స్థానిక తారకరామా కాలనీలో డ్రైనేజీ పనులకు ఎంపిపి మళ్ల జయలక్ష్మి ఆదివారం శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే రమణమూర్తిరాజు దృష్టికి కాలనీవాసులు మురుగుసమస్యను తీసుకురాగా, సచివాలయం-1కు కేటాయించిన రూ.20 లక్షలను తారకరామా కాలనీకి కేటాయించడంతో, ఆ నిధులతో పనులు చేపడుతున్నారు.

కార్యక్రమంలో జెడ్‌పిటిసి స్వామి సత్యనారాయణ, సర్పంచ్ దిమ్మల అప్పారావు, వైసిపి మండల అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చంనాయుడు, మండల సచివాలయాల కన్వీనర్ పొలిమేర గణేష్, ఎంపిటిసిలు సూరి శెట్టి రాము, బోడకుర్తి గణేష్, పిఎసిఎస్ అధ్యక్షులు కోనపల్లి రామ్మోహనరావు, వార్డు సభ్యులు బొడ్డేడ అప్పలనాయుడు, దాడి పోలీస్, సూరిశెట్టి కన్నారావు రాజాన బుజ్జిబాబు, కాలనీవాసులు పాల్గొన్నారు

అసమర్థ మంత్రి అమర్ : బుద్ధ

మాట్లాడుతున్న నాగ జగదీష్

ప్రజాశక్తి-అనకాపల్లి : ఆంధ్రాకు అందులోనూ ఉత్తరాంధ్రకు ఒక్క పరిశ్రమనైనా తేలేని అసమర్థ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అని మాజీ ఎమ్మెల్సీ, అనకాపల్లి జిల్లా టిడిపి అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు విరుచుకుపడ్డారు. ఆదివారం స్థానిక పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, ఆంధ్రాలో పరిశ్రమలు వచ్చేటట్లు తన పూర్తి సహకారం అందిస్తానని పక్క రాష్ట్రం తెలంగాణ పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ చెప్పడం సిగ్గుచేటని, దీన్ని బట్టి ఎపి పరిశ్రమల మంత్రి అమర్నాథ్ ఎంత అసమర్థుడో తేటతెల్లమవు తుందన్నారు.రూ.138 కోట్లు ఖర్చుపెట్టిన ఒక్క పరిశ్రమ రాలేదని, ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేశారని జగదీష్ ఎద్దేవా చేశారు. సమావేశంలో తెలుగు యువత అధికార ప్రతినిధి బొడ్డేడ మురళి, జిల్లా కార్యదర్శి మళ్ళ గణేష్, టి ఎన్ టి యు సి ఉపాధ్యక్షులు డివివి అప్పారావు, బీసీ నాయకులు సాలపు నాయుడు పాల్గొన్నారు.

'స్కిల్' దోపిడీ వల్లే చంద్రబాబు జైలుకు..

వైసిపి ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ సుబ్బారెడ్డి

ప్రజాశక్తి-కె. కోటపాడు : స్కిల్ డెవలప్‌మెంట్‌లో జరిగిన అక్రమాల వల్లే చంద్రబాబు జైలుకు వెళ్లారని వైసిపి ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వైవి.సుబ్బారెడ్డి అన్నారు. ఆదివారం మర్రివలస గ్రామంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అనకాపల్లి ఎంపీ బీశెట్టి వరహాసత్యవతితో కలిసి సచివాలయం, రైతుభరోసా కేంద్రం, వెల్‌నెస్‌సెటర్ భవనాలను ప్రారంభించారు. జల్ జీవన్ మిషన్‌లో ఇంటింటికి కుళాయిలు, సిసి రోడ్లను ఎంపీ సత్యవతి ప్రారంభించారు. ఈ సందర్భంగా బహిరంగ సభలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారన్నారు పాలనను ప్రజలకు చేరువ చసేందుకు సచివాలయ వ్యవస్థ, రైతుభరోసా, ఆరోగ్య కేంద్రాలను గ్రామాల్లోనే ఏర్పాటు చేశారన్నారు.. జగనన్న సురక్ష ద్వారా 90 లక్షల మందికి వివిధ రకాల ధ్రువపత్రాలను నేరుగా అందించారన్నారు. విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ నాడు నేడు పథకంలో రాష్ట్రంలోని పాఠశాలల స్వరూపమే మారిపోయిందదని, కార్పొరేట్‌ను తలదన్నేలా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకున్నాయన్నారు. కార్యక్రమంలో ఎంపిపి రెడ్డి జగన్మోహన్, జెడ్‌పిటిసి ఈర్లే అనురాధ పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో మంత్రులతో వైవి

మెయిన్‌రోడ్డులో గోతులను పూడ్చరా?

తుమ్మపాల మెయిన్ రోడ్‌లో గొయ్యిను చూపుతున్న మురళి

ప్రజాశక్తి-అనకాపల్లి : తుమ్మపాల గ్రామం మెయిన్ రోడ్డులో పెద్ద గొయ్యి ఏర్పడి వాహనదారులు ప్రమాదాలకు గురౌతూ ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం, అధికారులు, తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని పీఎం కిసాన్ మోర్చా కన్వీనర్ పీలా మురళి ఆవేదన వ్యక్తం చేశారు.. తుమ్మపాల మెయిన్ రోడ్‌లో పడిన గొయ్యి ప్రమాదాలకు నెలవుగా మారిందన్నారు. మెయిన్ రోడ్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించి రోడ్డుకు మరమ్మతులు చేయాలని కోరారు. ఇదే మార్గంలో చోడవరం మాడుగుల పాడేరు వైపు వేలాది మంది ప్రయాణం చేస్తున్నారని, అలాగే జిల్లా మంత్రి, ఎంపీ, ప్రభుత్వ విప్, ఉప ముఖ్యమంత్రి, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది ఈ రోడ్డు మీదుగా నిత్యం ప్రయాణం చేస్తున్నా స్పందించకపోవడం శోచనీయమన్నారు. రోడ్డు మరమ్మతులతో పాటు సెంట్రల్ లైటింగ్ వేయాలని కోరారు.

జనసేనలో పలువురి చేరిక


పార్టీలో చేరిన యువకులతో సుందరపు విజయ్ కుమార్

ప్రజాశక్తి- మునగపాక రూరల్: మండలంలోని ఉమ్మలాడ గ్రామంలో పలువురు యువకులు జనసేన పార్టీలో చేరారు. ఆదివారం తెలుగుదేశంతో కలిసి జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి సుందరపు విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో వైసిపికి చెందిన పలువురు జనసేనలో చేరార. వీరికి పార్టీకండువాలను వేసి జనసేనలోకి విజయ్ కుమార్ సాదరంగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్‌కు రాబోయే ఎన్నికలు ఎంతో ప్రతిష్టాత్మకమని, జనసేన, టిడిపి కూటమి గెలుపు ఆవశ్యకమన్నారు ఎలమంచిలి నియోజకవర్గంలో జనసేనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కాళ్ళ చంద్రమోహన్, ఆడారి శ్రీకాంత్, సరోజిని, మండల పార్టీ ఉపాధ్యక్షులు మొల్లేటి ఆనంద్, పల్లి నర్సింగరావు, టిడిపి నేతలు మొల్లేటి గణేష్, సూరిశెట్టి శివాజీ, ఆడారి నుకినాయుడు, కాండ్రేగుల రాము పాల్గొన్నారు.

ఉత్తమ వాసవి క్లబ్‌లకు బహుమతులు

వాసవి వాణివర్ధన్ సాకేత్ సమ్మేళన్‌లో పాల్గొన్న క్లబ్

ప్రజాశక్తి- అనకాపల్లి : అనకాపల్లి న్యూ కాలనీ రోటరీ హాల్‌లో ఆదివారం వాసవి వాణి వర్ధన్ వాసవి క్లబ్స్ ప్రాంతీయ సమావేశం జరిగింది. వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ గుండా రమేష్ గుప్తా ఆధ్వర్యంలో అధ్యక్షతన వాసవి క్లబ్ అనకాపల్లి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వాసవియన్ వేద మధుసూదనరావు ముఖ్యఅతిథిగా, రీకాన్ అబ్జర్వర్‌గా కెవి. రమణమూర్తి పాల్గొన్నారు

రీజియన్‌లోని ఏడు వాసవీ క్లబ్‌లు, అందులో 646 సభ్యులుండగా, ఏడాది కాలంగా ఆయా వాసవీ క్లబ్‌ల సేవా కార్యక్రమాలను పరిశీలించి బహుమతులను అందజేశారు. వాసవి క్లబ్‌లకు ఆర్థికచోదోడుగా ఉంటున్న అరెపు కామేశ్వరరావు, నుదురుపాటి తాతాజీలను సన్మానించారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ అనకాపల్లి, వాసవి వనిత క్లబ్ అనకాపల్లి, కపుల్స్ వాసవి క్లబ్, మిత్ర కేజీఎఫ్, వాసవి క్లబ్బు తాళ్లపాలెం బంగారయ్యపేట, వాసవి క్లబ్ కర్నూలు పాలెం, వాసవి క్లబ్ కొత్తూరు కాలేజీ జంక్షన్ ఈ ఏడు వాసవి క్లబ్ సభ్యులు, రీజనల్ సెక్రటరీ దాచేపల్లి సత్యనారాయణమూర్తి, కాన్ఫరెన్స్ చైర్మన్ కె.వి సత్యనారాయణ జోన్ చైర్మన్ కడిమిశెట్టి రాము పాల్గొన్నారు.

సులభ్ కాంప్లెక్స్ వినియోగంలోకి తెస్తా

సులబ్ కాంప్లెక్స్ పరిశీలిస్తున్న సర్పంచు

ప్రజాశక్తి- అనకాపల్లి : మేజర్ గ్రామపంచాయతీ తుమ్మపాలలో రెండవ సచివాలయం గవరపేట వీధిలో ఉన్న మరుగుదొడ్లను వాడుకలోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ పెంటయ్య నాయుడు తెలిపారు. ఆదివారం సులబ్‌కాంప్లెక్స్‌ను పరిశీలించారు. అక్కడ పేరుకుపోయిన తుప్పలు, పిచ్చిమొక్కలను తొలగించి, సులబ్ కాంప్లెక్స్‌ను వినియోగంలోకి తెస్తామన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ చదరం చిన్న, వార్డ్ మెంబర్లు వెలగా మోదీ నాయుడు, తర్రా సత్యారావు, స్కూల్ చైర్మన్ గొంతిన శ్రీను పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

డాక్టర్ శుభాకర్ సేవలు మరువలేనివి

ప్రజాశక్తి -వడ్డాది: వైద్యరంగంలో విశేషసేవలందించి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర సంపాదించుకున్న వ్యక్తి డాక్టర్ శుభాకర్ అని అతిధి దేవోభవ స్వచ్ఛంద సేవాసంస్థ నిర్వాహకుడు ఆరిపాక కామేశ్వరరావు అన్నారు. ఆదివారం వడ్డాదిలో సెయింట్ లూక్స్ క్లినిక్ డాక్టర్ శుభాకర్ 99వ జయంతిని ఘనంగా నిర్వహించారు ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. స్వీట్స్ పంపిణీ చేశారు లోపూడి,బంగారమెట్ట, ఎల్‌బిపి అగ్రహారం, ఎల్ సింగవరం తదితర గ్రామాల్లో విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా కామేశ్వరరావు మాట్లాడుతూ శుభాకర్ డాక్టర్ మాడుగులు డాక్టర్‌గా పేరు సంపాదించి పరిసర ప్రాంతాల్లో ఎనలేని సేవలు చేశారనిగుర్తు చేశారు. కార్యక్రమంలో డాక్టర్ డేవిడ్ వసంత్ కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

డాక్టర్ శుభాకర్‌కు నివాళులర్పిస్తున్న కామేశ్వరరావు

ప్రజాశక్తి
www.prajasakti.com
విశాఖపట్నం
సోమవారం 9 అక్టోబర్ 2023

కమ్యూనిస్టు విలువలకు కట్టుబడి జీవించారు

కామ్రేడ్ పి.సత్యనారాయణ జీవిత చరమాంకం వరకూ కమ్యూనిస్టు విలువలకు కట్టుబడి జీవించారు. ఆయన మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నాం. మూఢ నమ్మకాలను ఏనాడూ ఆయన దరిచేరనివ్వలేదు. ఎవరైనా వాటిని పాటిస్తే చలోక్తులతో, సృజనాత్మకమైనటువంటి సంభాషణలతో వారిలో మార్పు తీసుకువచ్చేవారు. సిపిఎం నిర్ణయాలను తూచా తప్పకుండా నిబద్ధతతో అమలు చేసేవారు. ఆయనకు అకౌంట్స్ రాయడం అంటే చాలా ఇష్టం. బిహెచ్‌పివి సిఐటియులోనూ, పార్టీ గోపాలపట్నం జోన్ కమిటీలోనూ అకౌంట్స్ బాధ్యతను అత్యంత సమర్ధవంతంగా నిర్వహించేవారు. పార్టీకి నిధులు సమకూర్చడంలోనూ, వాటిని పొదుపుగా ఖర్చు చేయడంలోనూ అంకితభావంతో మెలిగారు. ఎవరికి ఆరోగ్యం బాగోలేకపోయినా వెంటనే స్పందించి వారి ఇంటికి వెళ్లి పరామర్శించేవారు. ఆయన భార్య కామ్రేడ్ సూర్యకాంతం నిబద్ధత, ఓర్పు కలిగిన మనిషి. సత్యనారాయణ కొడుకు, కోడలు ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తామనడం హర్షణీయం. సత్యనారాయణ భౌతికంగా లేకపోయినప్పటికీ ఆయన వదిలి వెళ్లిన జ్ఞాపకాలు పదిలం.

బలివాడ వెంకటరావు, సిపిఎం గోపాలపట్నం డివిజన్ కార్యదర్శి

నిబద్ధత కలిగిన నాయకుడు

శ్రీ లక్ష్మీనరసింహ భవన నిర్మాణ కార్మిక సంఘంలో కలిసి పనిచేశాం. సత్యనారాయణతో ఎంతో అనుబంధం ఉంది. సిపిఎం, సిఐటియు ఇచ్చిన అన్ని పిలుపులనూ ఆయన జయప్రదం చేసేవారు. ఏ బాధ్యతను అప్పగించినా చిత్తశుద్ధితో పనిచేసేవారు. అలసత్వానికి ఆస్కారం ఇచ్చేవారు కాదు. 2017లో గోపాలపట్నం జోన్ సింహాచలంలో భవన నిర్మాణ కార్మిక సంఘాన్ని 30 మందితో ప్రారంభించారు. ఆ తరువాత సంఘాన్ని అంతకంతకూ విస్తరించారు. సంఘంలో ఏ ఒక్కరికి ఆపద వచ్చినా ముందుండి స్వయంగా వారి ఇళ్లకు వెళ్లి పరామర్శించేవారు. సంఘం నుంచి ఆర్థిక సాయం అందేలా చేసేవారు. ప్రతి నెలా క్రమం తప్పకుండా ఒకటో తేదీన సభ్యులందరితో సమావేశం నిర్వహించేవారు. సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకూ విశ్రమించేవారు కాదు. ఆయన అంకితభావం, కృషి వల్ల విశాఖ జిల్లాలోని సింహాచలం భవన నిర్మాణ కార్మిక సంఘానికి ప్రత్యేక గుర్తింపు వచ్చింది. పంచ గ్రామాల భూ సమస్య పరిష్కారం కోసం జరిగిన పోరాటాల్లో చురుగ్గా పాల్గొన్నారు. సింహగిరిపై ఉన్న గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. ఆయన మృతి పార్టీకి, భవన నిర్మాణ కార్మిక సంఘానికి తీరనిలోటు.

ముద్దాడ వరప్రసాదరావు,
శ్రీలక్ష్మీ నరసింహ భవన నిర్మాణ కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు

ఆదర్శప్రాయుడు.. సత్యనారాయణ

ప్రజాశక్తి - గోపాలపట్నం, సింహాచలం, పెందుర్తి విలేకరులు

సిఐటియు, సిపిఎం గోపాలపట్నం జోన్ నాయకులు పైడా సత్యనారాయణ ఆదర్శప్రాయులు. బిహెచ్‌పివి ఉద్యోగిగా ఆయన సలిపిన పోరాటాలు స్ఫూర్తిదాయకం. ఉద్యోగ విరమణ అనంతరం కార్మిక, ప్రజా సమస్యల పరిష్కారానికి ఆయన జనాన్ని కూడగట్టి చేపట్టిన ఉద్యమాలు చిరస్మరణీయం. ఆయన గత నెల 25న కన్నుమూశారు. ఆయన మృతి పలువురిని దిగ్భ్రాంతికి గురిచేసింది.

సత్యనారాయణ మింది గ్రామంలో 1954 ఏప్రిల్ 23న నారాయణమ్మ, అప్పారావు దంపతులకు జన్మించారు. బిహెచ్‌పివిలో 1975లో కాంట్రాక్టు కార్మికునిగా చేరారు. 1980లో పర్మినెంట్ అయ్యారు. 2012 ఏప్రిల్ 30న సీనియర్ స్టోర్ కీపరుగా ఉద్యోగ విరమణ పొందారు. ఉద్యోగిగా పనిచేసినంత కాలం సిఐటియు, సిపిఎం సభ్యునిగా కొనసాగారు. ఉద్యోగ విరమణ తరువాత సిపిఎం గోపాలపట్నం జోన్ కమిటీ సభ్యునిగా, సిఐటియు జోన్ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. సింహాచలం భవన నిర్మాణ కార్మిక సంఘాన్ని నిర్మించడంలో కీలకపాత్ర పోషించారు. సత్యనారాయణకు భార్య సూర్యకాంతం, కుమారుడు భాను సత్యప్రసాద్, కోడలు పద్మిని ఉన్నారు. సత్యనారాయణ మృతి అనంతరం ఆయన కళ్లను ఎల్‌వి ప్రసాద్ ఐ బ్యాంకుకు దానం చేశారు. పార్థివ దేహాన్ని ఆంధ్రా మెడికల్ కాలేజీకి పరిశోధనల నిమిత్తం అప్పగించారు. ఆ విధంగా సత్యనారాయణ కుటుంబీకులు పలువురికి ఆదర్శంగా నిలిచారు.

సిఐటియు, సిపిఎం పోరాటాల్లో చురుకైన పాత్ర
కార్మిక, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి

సమస్యలపై వినతిపత్రం అందజేస్తూ..

కార్మికోద్యమానికి తీరనిలోటు : జగ్గునాయుడు, అజశర్మ

సత్యనారాయణ ఆకస్మిక మృతి కార్మికోద్యమానికి తీరని లోటు అని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఎ.అజశర్మ అన్నారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని వారు గుర్తుచేసుకున్నారు.

నేడు అప్పన్నపాలెంలో సంస్మరణ సభ

సిఐటియు, సిపిఎం నాయకులు పి.సత్యనారాయణ సంస్మరణ సభ అప్పన్నపాలెంలోని ఆయన స్వగృహం వద్ద సోమవారం ఉదయం 10.30 గంటలకు ప్రారంభమవుతుంది. ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం పూర్వ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. సభకు సిపిఎం, సిఐటియు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని సిపిఎం నాయకులు కోరారు.

మాది 40 ఏళ్ల అనుబంధం

కామ్రేడ్ సత్యనారాయణదీ, నాదీ 40 ఏళ్ల ఉద్యమ అనుబంధం. ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి. సిపిఎం, సిఐటియుతో కొనసాగుతూ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఏర్పాటులో కీలకపాత్ర పోషించారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేశారు. ముఖ్యంగా సింహాచలం కొండపైనున్నటువంటి గిరిజనుల హక్కుల కోసం పోరాటాలు చేశారు. బిహెచ్‌పివిలో ఉద్యోగ విరమణ అయ్యేంతవరకూ అక్కడి యూనియన్‌లో కోశాధికారిగా ఉన్నారు. బిహెచ్‌పివిలో సిఐటియు విస్తరణకు ఎనలేని కృషి చేశారు. మిందిలో స్టాలిన్ భవనాన్ని కమ్యూనిస్టు అగ్రనాయకులు పుచ్చలపల్లి సుందరయ్య ప్రారంభించగా, దానిని కాపాడుకోవడానికి తన వంతు కృషి చేశారు. బిహెచ్‌పివిలో కాంట్రాక్ట్ కార్మికులను యూనియన్‌లోకి తీసుకురావడానికి కృషి చేశారు. అటువంటి వ్యక్తి లేకపోవడం నిజంగా సిపిఎంకు, సిఐటియుకు తీరని లోటు. ఆయన కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాను.

ఎస్.జ్యోతీశ్వరరావు, సిపిఎం నాయకులు

సత్యనారాయణ జ్ఞాపకాల దృశ్యమాలిక

భార్య సూర్యకాంతంతో సత్యనారాయణ

కుమారుడు భాను సత్యప్రసాద్‌తో..

ఉద్యోగ విరమణ సమయంలో సిపిఎం నాయకులు సిహెచ్.నర్సింగరావు, ఎంవిఎస్.శర్మ తదితరులతో..

ఉచిత వైద్య శిబిరంలో..

సత్యనారాయణ సేవలు ఎనలేనివి

వేపగుంట అప్పలనరసయ్య కాలనీ, బంటా కాలనీ, అప్పన్నపాలెం, పెందుర్తి తదితర ప్రాంతాల్లో సత్యనారాయణ చేసిన సేవలు ఎనలేనివి. 2009 నుంచి సత్యనారాయణ ఈ ప్రాంతంలో జరిగే ప్రతి పోరాటంలో పాల్గొన్నారు. పార్టీకి, ప్రజా సంఘాలకు చేదోడువాదోడుగా ఉన్నారు. ఉద్యమాలను మరింత ముందుకు తీసుకెళ్లడానికి సహకరించారని అందరినీ కోరేవారు. ప్రజలకు ఏదైనా సమస్య ఉందంటే.. ఎన్ని పనులు ఉన్నా వదులుకొని వారి వద్దకు చేరుకుని పరిష్కారానికి కృషి చేసేవారు. నిరంతరం వారికి అండగా నిలిచేవారు. మహిళలకు ఆయన ప్రత్యేక గౌరవాన్ని ఇచ్చేవారు. హుదూద్ సమయంలో సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. పంచ గ్రామాల పాదయాత్రలో చేదోడువాదోడుగా ఉన్నారు. ఆయన లేని లోటు పూడ్చలేనిది.

బి.రమణి, సిపిఎం పెందుర్తి జోన్ కార్యదర్శి

బిఆర్‌టిఎస్ బాధితుల తరుపున ఉద్యమిస్తూ..

క్రమశిక్షణకు మారుపేరు

క్రమశిక్షణకు మారు పేరు పి.సత్యనారాయణ. తుది శ్వాస వరకు ఆదర్శ కమ్యూనిస్టుగా జీవించారు. సమావేశాలు, సభలకు ఆయన అరగంట ముందుగానే వచ్చి కూర్చునేవారు. సమయపాలన పాటించేవారు. నిజాయతీ, నిబద్ధతతో జీవితాంతం పనిచేశారు. ఏ ప్రాంతంలో సిపిఎం ఆధ్వర్యాన సభలు జరిగినా హాజరయ్యేవారు. అక్కడ అప్పజెప్పే బాధ్యతలను తూచా తప్పకుండా పాటించేవారు. జీవించినంత కాలం నిరాడంబరంగానే బతికారు. మరణానంతరం దేహాన్ని జ్యోతిబసు దేహదాన ప్రోత్సహ సంస్థకు అందజేశారు. నేత్రాలను ఎల్‌వి.ప్రసాద్ నేత్ర వైద్యశాలకు దానం చేశారు. సత్యనారాయణ మరణ వార్త పార్టీకి, వ్యక్తి గతంగా నాకు తీరనిలోటు.

వి.ప్రభావతి, ఐద్వా గోపాలపట్నం జోన్ అధ్యక్షులు

పోరాటశీలి

బిహెచ్‌పివిలో ఉద్యోగ విరమణ అనంతరం సిఐటియు గోపాలపట్నం జోన్‌లో సత్యనారాయణ కీలకపాత్ర పోషించారు. పంచ గ్రామాల ప్రజల సమస్యలపై జరిగిన పోరాటాల్లో పాల్గొన్నారు. దీక్షలు చేపట్టారు. వాస్తవానికి ఆయనకు పంచ గ్రామాల సమస్యతో ఎటువంటి సంబంధమూ లేనప్పటికీ ఆ సమస్యను తన సమస్యగా భావించి ఉద్యమించారు. ఆయనలేని లోటు పూడ్చలేనిది.

టివి.కృష్ణంరాజు,
సమైక్య ప్రజా, రైతు సంక్షేమ సంఘం నాయకులు

మద్యాంధ్రప్రదేశ్‌గా రాష్ట్రం

ప్రజాసంఘాల ఆవేదన

మాట్లాడుతున్న ప్రజాసంఘాల నేతలు

ప్రజాశక్తి-అనకాపల్లి : రాష్ట్రంలో వాడవాడలా మద్యం ఏరులై పారుతూ, మద్యం మత్తులో యువత నిర్వీర్యం అవుతోందనిప్రజా సంఘాల ఐక్యవేదిక నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. బహిరంగ ప్రదేశాల్లో విచ్చలవిడిగా ఎక్కడికక్కడే మద్యం తాగుతున్నా అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదన్నారు. ఆదివారం స్థానిక కార్యాలయంలో సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్ర ఖజానాకు ప్రధాన ఆదాయ వనరులుగా మద్యాన్ని చూస్తూ, దీన్ని ప్రోత్సాహించడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వం యంత్రాంగం తక్షణమే స్పందించి మద్యాన్ని అరికట్టాలని కోరారు. సమావేశంలో ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ డాక్టర్ చిన్నియాదవ్,అబ్దుల్ కలాం సేవాసంస్థ వ్యవస్థాపక ఛైర్మన్ ఆళ్ల ప్రవీణ్ కుమార్ ,అంబేద్కర్ సేవాసమితి జిల్లా కోఆర్డినేటర్ బండి అప్పారావు,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బొబ్బిలి గోవిందరాజులు,నట భూషణ్ శోభన్ బాబు సేవాసమితి చైర్మన్ ముగడా అప్పారావు, సామాజిక సేవకులు నరిశే చిరంజీవి,ట్రాన్స్కో రిటర్డ్ ఫోర్ మెన్ భరణికాన సూరిబాబు పాల్గొన్నారు.

సాగు భూములకు పట్టాలు మంజూరు చేయాలి

ఉప ముఖ్యమంత్రి బూడికి వినతిపత్రం ఇస్తున్న సిపిఐ నేతలు

ప్రజాశక్తి- కె. కోటపాడు: మర్రివలస గ్రామంలో దీర్ఘకాలంగా సాగులో ఉన్న భూములకు సంబంధిత రైతులకు పట్టాలు మంజూరు చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు కోరారు ఈ మేరకు ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడును కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఐ నేతలు రాజానదొరబాబు, వేచలపు కాసుబాబులు మాట్లాడుతూ 2005లో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి హయాంలో సిపిఐ పోరాట ఫలితంగా 12 గ్రామాలకు చెందిన 600 మంది రైతులకు 700 ఎకరాల భూమిని పట్టాలిచ్చారని, తర్వాత మిగిలిన వారెవరికీ పట్టాలు ఇవ్వలేదన్నారు. మర్రివలస గ్రామంలో సర్వేనెంబరు 2లో 113 ఎకరాల భూమికి సరైన రెవెన్యూ రికార్డులు లేవని పక్కన పెట్టేశారన్నారు. దీంతో 60 కుటుంబాలు నష్టపోతున్నారన్నారు. దీనిపై ఉపముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి, తగు చర్యలు తీసుకోవాలని పక్కనే ఉన్న ఆర్డిఒకు రిఫర్ చేసి వినతిపత్రం అందించారు.కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జి.దేముడుబాబు రెడ్డి అప్పలనాయుడు, సీమసిరి సూర్యనారాయణ, ఇల్లాకు రాము, దమ్ము ముత్యాలనాయుడు, పొంతపల్లి రామారావు పాల్గొన్నారు.

అన్నసమారాధన

ప్రజాశక్తి - కశింకోట : మండలంలో బంగారయ్యపేట గ్రామంలో బాలగణపతి యూత్ ఆధ్వర్యంలో భారీ అన్నసమారాధన నిర్వహించారు. తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి, సోమవరం మాజీ సర్పంచ్ గొంతిని శ్రీనివాసరావు అన్నసమారాధనను ప్రారంభించారు. కార్యక్రమంలో ఉగ్గిన రమణమూర్తి, కలగా సోమేశ్వరరావు,. నైనంశెట్టి రమణారావు, జెర్రిపోతుల నూకనాయుడు. నారిపల్లి ప్రసాద్, మాజీ సర్పంచ్ కర్రి దుర్గునాయుడు, డిసిసిబి మాజీ డైరెక్టర్ అండ్ర ప్రసాద్, ఇల్లపు నూకరాజు, పుర్రె అప్పారావు, మారిశెట్టి అప్పలనాయుడు, రమణ నాయుడు, నూకేష్, నక్క సాయి, సోమరాజు పాల్గొన్నారు

అరకొరగా.. ఆలస్యంగా..

- సిహెచ్‌సిలో రోగులకు అమలు కాని భోజన మెనూ
- పర్యవేక్షణ లోపమే కారణం: రోగులు
- పట్టించుకోని అధికారులు , డాక్టర్లు

సిహెచ్‌సిలో ప్రదర్శించిన భోజన మెనూ

భోజనం వడ్డిస్తున్న కాంట్రాక్టర్

ప్రజాశక్తి - యలమంచిలి : స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ రోగులకు ఉచిత పోషకాహార భోజనం సక్రమంగా అందడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఆసుపత్రిలో చేరిన గర్భిణులు, బాలింతలకు మూడు పూటలా అందించాల్సిన మెనూ పాటించడం లేదని ఫిర్యాదులు ఉన్నాయి. దీనిపై ఆదివారం ఆసుపత్రిని పరిశీలిస్తే, ఆసుపత్రిలో 16 మంది ఇన్‌పేషెంట్లు ఉన్నారు. వీరంతా ఆసుపత్రిలో పురుడు పోసుకున్న బాలింతలే. ఆసుపత్రిలో ఇన్‌పేషెంట్లుగా ఉన్నవారికి ప్రభుత్వ ఖర్చుతో రోజుకు నాలుగు పర్యాయాలు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం అల్పాహారం, రాత్రి భోజనం అందించాలి. దినికోసం ఏరోజు, ఏ పౌష్టికాహారం అందించాలో మెనూ కూడా రూపొందించారు. భోజనానికి రూ.80 చొప్పున సంబంధిత కాంట్రాక్టర్‌కు ప్రభుత్వం చెల్లిస్తోంది. ఆరేళ్ళుగా సిహెచ్‌సిలో రోగులకు కె.లక్ష్మి అనే కాంట్రాక్టర్ ఆహారం సరఫరా చేస్తున్నారు. ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంటన్నరకు భోజనం తీసుకొచ్చారు. అప్పటికే వార్డులోని బాలింతలు, వారి సహాయకులు చాలా మంది ఇంటినుంచి వచ్చిన భోజనాలు కానిచ్చేశారు. అరకొరగా అన్నం, రసం, కోడిగుడ్డు, టమేటా కూర, మజ్జిగ, అరటిపండు ఇచ్చారు. కొందరైతే మజ్జిగ, కోడిగుడ్డు అందలేదు. సాయంత్రం రాగి మాల్ట్ పప్పుండ ఇవ్వడం లేదని రోగులు అంటున్నారు. అంతేకాక . సకాలంలో భోజనం రాకపోవడంతో బయట హోటళ్ళ నుంచి, ఇంటి నుంచి తెప్పించుకుంటున్న ఆహారంతోనే రోగులు కాలం వెల్లదీస్తున్నట్లు వారు తెలిపారు. దీనిపై డ్యూటీ డాక్టర్ భారతి వివరణ కోరగా, డైట్ క్వాలిటీ, సరఫరా, ఇతరత్రా అడ్మినిస్ట్రేటివ్ వ్యవహారాలు సూపరింటెండెంట్ డాక్టర్ చూసుకుంటారని, వాటిలో తాము కలుగుజేసుకోమన్నారు. దీనిపై సూపరెంటిండెంట్ స్పందన, చర్యలు ఎలా ఉంటాయో చూడాలి.

పారదర్శకంగా 'ఉపాధి' సామాజిక తనిఖీ

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి లక్ష్మి

ప్రజాశక్తి- కశింకోట : మండలం లో 2022 -23 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ నిధులతో చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ పారదర్శకంగా చేపట్టి నివేదికలు అందించాలని ఎంపిపి కలగా లక్ష్మి గున్నయ్యనాయుడు అన్నారు. ఆదివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో సోషల్ఆడిట్ బృందం, ఉపాధి అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మండలంలోని 26 పంచాయతీల్లో గ్రామాల వారిగా చేపట్టిన పనులు, వాటిని వెచ్చించిన నిధులు వినియోగంపై పరిశీలన చేయాలన్నారు. ఎటువంటి వివాదాలు, ఆరోపణలకు ఆస్కారం లేకుండా సామాజిక తనిఖీలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ వి.వి.రవికుమార్, ఉపాధి ఎపిఒ శివ, సోషల్ ఆడిట్ బృందం పాల్గొంది.

సామాజిక భవనాన్ని వినియోగంలోకి తెండి

ప్రజాశక్తి- మునగపాక రూరల్: మండలంలోని తోటాడ పంచాయతీ సంతబయల వద్ద శిథిలావస్థలో ఉన్న సామాజిక భవనానికి మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తేవాలని ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు.ఆదివారం సర్పంచ్ దొడ్డిమంగవేణి భర్త కోటేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు.

చాలాకాలంగా కమ్యూనిటీభవనం శిథిలావస్థలో ఉండడంతో స్థానికుల సమావేశాలు, ఇతరత్రా కార్యక్రమాలకు వసతి లేక ఇబ్బందులు పడుతున్నామని వివరంచారు. పంచాయతీ నిధులతో సామాజిక భవనాన్ని బాగుచేసి త్వరలోనే వినియోగంలోకి తెచ్చేందుకు కృషి చేస్తామని సర్పంచ్ హామీ ఇచ్చారు.దీంతో గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.

పలు గ్రామాల్లో మోస్తరు వర్షం

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట : మండలంలోని పలు గ్రామాలలో ఆదివారం సాయంత్రం ఓ మోస్తరు వర్షం కురిసింది. ఉదయం నుండి విపరీతమైన ఉక్కపోతతో ప్రజలు అల్లాడిపోయారు. మండలంలో మల్లవురం, సీతయ్యపేట, పెదపూడి, గుణెంపూడి తదితర గ్రామాల్లో వర్షాభావ పరిస్థితులతో చెరువుల్లో నీరులేక, వాటి కిందనున్న పొలాల్లోని వరిపైర్లు ఎండిపోతున్న పరిస్థితుల్లో తాజాగా కురిసిన వర్షం వాటికి ఊపిరిపోసింది.

కొనసాగుతున్న టిడిపి నిరసన దీక్షలు

చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా టిడిపి నిరసన దీక్షలు కొనసాగుతున్నాయి. కాంతితో క్రాంతి కార్యక్రమంలో భాగంగా కాగడాలు, వెలిగించిన కొవ్వొత్తులతో నిరసన చేపట్టిన టిడిపి శ్రేణులు, బాబుతోనేను అంటూ సంఘీభావంగా సంతకాల సేకరణ, ఇంటింటా కరపత్రాలను పంచుతూ, బాబు అక్రమ అరెస్ట్‌పై ప్రజలకు వివరిస్తున్నారు టిడిపికి జనసైనికులు జత కలవడంతో నిరసనలు ఉధృతంగా చేపడుతున్నారు.

(ప్రజాశక్తి విలేకర్ల యంత్రాంగం)

పిఎం.పాలెంలో కాగడాలతో ప్రదర్శన చేస్తున్న టిడిపి నాయకులు

విశాఖ కలెక్టరేట్ : చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ టిడిపి కార్యాలయంలో తెలుగు మహిళ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. సంఘం జిల్లా అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మి మాట్లాడారు. కార్యదర్శి గనగళ్ల సత్య, కార్పొరేటర్ గొలగాని మంగవేణి, నొల్లి నూకరత్నం, తోట రత్నం, రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి ఈతలపాక సుజాత, కేదారి లక్ష్మి, పల్లా ఉమారాణి, రామలక్ష్మి, మజ్జి రమణి పాల్గొన్నారు. 33వ వార్డు టిడిపి కార్యాలయం వద్ద పార్టీ కార్యకర్తలు, మహిళలు జనసేన కార్యకర్తలతో కలిసి మోకాళ్లపై కూర్చొని ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. టిడిపి విశాఖ పార్లమెంట్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు విల్లూరి డాక్టర్ చక్రవర్తి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పార్టీ వార్డు క్లస్టర్ ఇన్‌ఛార్జి తిరుమల దేవి చక్రవర్తి, జనసేన నాయకులు ఒమ్మి చంటి పాల్గొన్నారు.

నక్కపల్లి:మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేశారని తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. నక్కపల్లిలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆదివారం టిడిపి శ్రేణులు బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా చంద్రబాబు అరెస్టుపై నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పిక్కి గంగరాజు, పిక్కి కోదండరావు, తాతాజీ, మీసాల ఉమామహేశ్వరావు, అల్లాడ సన్యాసిరావు, అడ్డూరి శ్రీను, దొర, అప్పలరాజు, కోదండ తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నం టౌన్: చంద్రబాబు అక్రమ అరెస్టును నిరశిస్తూ తెదేపా శ్రేణులు స్థానిక ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నిరసన చేపట్టారు. అనంతరం సెల్ఫోన్ లైట్లు ఆన్ చేసి నిరసన తెలిపారు. నాయకులు బంగారాజు, దానిమిరెడ్డి మధు, రాజులనాయుడు, శ్రీకాంత్, రావాడ నాయుడు, చింటూ పాల్గొన్నారు.ధర్మసాగరంలో జడ్పీటీసీ సుకల రమణమ్మ, మొండికండిలో లాలం శ్రీరంగస్వామి, గబ్బాడలో సర్పంచి రాజేశ్వరి, చెట్టుపల్లిలో ఎన్టీ ఆర్ విగ్రహం వద్ద, నగరం, అమలా పురం గ్రామాల్లోనూ బలిఘట్టంలో లైట్లు వెలిగించి నిరసన చేపట్టారు.

భీమునిపట్నం : చంద్రబాబు అరెస్టును వ్యతిరేకిస్తూ స్థానిక టిడిపి కార్యాలయం వద్ద చేపట్టిన దీక్షలు ఆదివారం నాటికి 29వ రోజుకు చేరాయి. పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి కోరాడ రాజబాబు ఆధ్వర్యాన జరిగిన ఈ కార్యక్రమంలో గంటా నూకరాజు, కోరాడ రమణ తది తరులు పాల్గొన్నారు.

పిఎం పాలెం : చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ 'నేను సైతం – బాబు కోసం' పేరిట తెలుగు యువత ఉపాధ్యక్షులు గరే గురునాథ్ ఆధ్వర్యాన పిఎం పాలెం చివరి బస్ స్టాప్ వద్ద పెద్ద ఎత్తున కాగడాల ప్రదర్శనతో ర్యాలీగా నిరసన తెలిపారు. భీమిలి నియోజకవర్గం టిడిపి ఇంఛార్జి కోరాడ రాజబాబు ప్రదర్శనను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షుడు పిఎస్.నాయుడు, రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షుడు గొల్లంగి ఆనందబాబు, ఆరో వార్డు అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, జనసేన నయుకులు ఇఎస్ఎస్ చంద్రరావు, సంతోష్ నాయుడు, కనకరాజు మాస్టర్, పోలిశెట్టి నాగేశ్వరరావు, రెడ్డి సత్యనారాయణ, రఘు, అబ్దుల్ బాషా, కె.రామకృష్ణ, బాబ్జీ, పోతిన నాయుడు పాల్గొన్నారు.

ఆరిలోవ : చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ఆధ్వర్యాన కరపత్రాలను పంపిణీ చేశారు. ఆరిలోవ, తోటగరువు, బాలాజీనగర్ ప్రధాన రహదారుల్లో నిరసన ర్యాలీ నిర్వహించారు. అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఒమ్మి అప్పలరాజు, గాడి సత్యం, ఒమ్మి పోలారావు, ఏడువాక సన్యాసిరావు, ముగడ రాజారావు, రాగతి అచ్యుతరావు, నమ్మి గణేష్, గోపాల్, దువ్వి తాతారావు తదితరులు పాల్గొన్నారు.

రాంబిల్లి : చంద్రబాబు అక్రమ రిమాండును నిరసిస్తూ ఎలమంచిలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ప్రగడ నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు, రాంబిల్లి మండల పార్టీ అధ్యక్షులు వసంతవాడ వెంకటేశ్వరరావు (దినుబాబు) ఆధ్వర్యంలో మండల కేంద్రం వద్ద రిలేదీక్షలు చేపట్టారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, చంద్రబాబును జైలుకు పంపామని వైసిపి నేతలు సంబరపడిపోతున్నారని, ముందున్నది ముసళ్ల పండగని గుర్తించాలని హెచ్చరించారు. టిడిపి, జనసేన కలయికతో వైసిపిని బంగాళాఖాతంలో కలిపేస్తామన్నారు. కార్యక్రమంలో దూళి రంగనాయకులు, రాజన రమేష్ కుమార్, దొడ్డి శ్రీనివాసరావు పప్పల నూకన్నదొర,రామదాసు, కసిరెడ్డి ప్రసాద్, లాలం తాతబాబు, గనగళ్ల బలరాం పాల్గొన్నారు.

వడ్డాది: చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ బుచ్చయ్యపేట మండలం బంగారు మెట్ట, ఎల్‌బిపి అగ్రహారం గ్రామాల్లో స్థానిక రైతులు, నేతలు ఎడ్లబళ్లపై నిరసన తెలిపారు. బంగారుమెట్ట మర్రిచెట్టు జంక్షన్లో ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. మాజీ ఎమ్మెల్యే కెఎస్ఎన్.రాజు, టిడిపి జిల్లా అధ్యక్షుడుబుద్ద నాగ జగదీశ్వరరావు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి బత్తుల తాతయ్యబాబు పైలా ప్రసాదరావు, జనసేన ఇన్‌ఛార్జి పివిఎస్ఎస్.రాజు, తమరణ దాసు, గోకివాడ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

నాణ్యతకు చెల్లుచీటి!

- నిర్మాణ దశలోనే కూలుతున్న ఎంపిఎఫ్‌సిలు
- నాసిరకపు పనులే కారణమని ఆరోపణలు
- అధికారుల పర్యవేక్షణా లోపం..
- కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా పనులు
- ఆందోళనకు సిద్ధమౌతున్న గిరిరైతులు

తుమ్మలలో నిర్మాణంలో ఉన్న ఎంపిఎఫ్‌సి గొడౌన్

నాసిరకపు పనులతో నేలకూలిన బీమ్

ప్రజాశక్తి - చింతూరు : గిరిజన రైతుల పంట ఉత్పత్తుల నిల్వ కోసం ఏర్పాటుచేస్తున్న మల్టీపర్పస్ ఫెసిలిటీ సెంటర్లు (ఎంపిఎఫ్‌సి) నిర్మాణ దశలోనే కూలిపోతుండడంతో స్థానికులు ఆవేదన, ఆందోళన చెందు తున్నారు. అధికారుల పర్యవేక్షణాలోపం, నాసిరకపు పనులు వల్ల ఒకవైపు నిర్మాణ పనులు జరుగుతుండగా, మరోవైపు కట్టడాలు నేల కూలుతున్నాయి. మన్యవాసుల పంటలను నిల్వ ఉంచడం కోసం శాశ్వతంగా పదికాలాల పాటు ఉండాలని ఏర్పాటుచేస్తున్న ఎంపిఎఫ్ సిలు ఇలా అర్థాంతరంగా కూలుతుండడంతో రైతులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.

చింతూరు డివిజన్‌లో రైతుల పంట నిల్వ కోసం సౌకర్యార్థం 13 మల్టీపర్పస్ ఫెసిలిటీ సెంటర్లు మంజూరయ్యాయి. లోపాక పంచాయతీ పరిధిలో ఒక సెంటరు రవాణా సౌకర్యం సరిగా లేక నిర్మాణ సామగ్రిని తరలించే వీలు లేకపోవడంతో మధ్యలోనేపనులు ఆగిపోయాయి. మిగతా సెంటర్ల నిర్మాణాలు నాసిరకంగా, నత్తనడకన సాగుతున్నా పట్టించుకునే దిక్కులేదు. వెయ్యి మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం ఉన్న భవనం నిర్మాణానికి రూ.70 లక్షలు, 500 మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం వున్న సెంటర్ నిర్మాణానికి రూ.40 లక్షలు మంజూరుచేసి పనులు చేపడుతున్నారు.

తుమ్మల గ్రామ పంచాయతీలో వెయ్యి మెట్రిక్‌టన్నుల సామర్థ్యం వున్న సెంటర్ నిర్మాణ దశలోనే ప్రధాన ద్వారం ఏర్పాటు చేసే క్రమంలో బీమ్ కూలి పడిపోయింది. విషయం తెలుసుకున్న ఎంపిటిసి వేక రాజకుమార్, తుమ్మల గ్రామస్తులు సెంటర్‌ను సందర్శించి, పరిశీలించారు. నాసిరకపు నిర్మాణ పనుల వల్లే బీమ్ కూలిపోయిందని ఆరోపించారు. సిమెంట్ తక్కువగా వేస్తూ కాంక్రీటు పనులు చేస్తున్నారని, ఇంకా గోడల నిర్మాణంలోనూ నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదన్నారు. నిర్మాణంలో ఉండగానే గోడలు మధ్య అప్పుడే గ్యాపులు వచ్చేశాయని, గోదాము పైభాగాన వేసిన షీట్‌కాన్ టెంబుల్ సరిగా లేదని, పైకప్పు షీట్లు కూడా నాసిరకంగానే ఉన్నాయని, అంతేకాక పని ప్రదేశంలో పర్యవేక్షణకు సంబంధిత ఇంజినీరింగ్ అధికారులుగానీ, సిబ్బందిగానీ కనీసం లేకపోవడం వల్ల కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా పనులు చేయడం వల్లే ఇటువంటి పరిస్థితి తలెత్తిందని అంటున్నారు. రైతుల పంట ఉత్పత్తులను నిల్వ ఉంచేందుకు నిర్మిస్తున్న ఈ గొడౌన్‌లు నిర్మాణ దశలోనే కూలిపోతుంటే, అవి ఎంతకాలం ఉంటాయో స్పష్టమౌతోందని వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణతో ఎంపిఎఫ్‌సిల నిర్మాణాలను నాణ్యతతో చేపట్టాలని, లేకుంటే ఆందోళన తప్పదని ఎంపిటిసితోపాటు స్థానిక రైతులు, ప్రజలు హెచ్చరిస్తున్నారు.పిడుగురాళ్లపల్లి పంచాయతీ లోని వెయ్యి మెట్రిక్ సామర్థ్యం వున్న గొడౌన్, అలాగే ఎజి,కోడేరులో 500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం ఉన్న గొడౌన్ల నిర్మాణం ఇంకా పునాదుల దశను దాటలేదని అంటున్నారు. చింతూరు డివిజన్‌లో కోట్లాది రుపాయల ప్రజాధనంతో నిర్మిస్తున్న ఈ గోదాములు నిర్మాణంపై ఇప్పటికైనా తగుచ ర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.దీనిపై వివరణ కోసం సంబంధిత అధికారుల వివరణ కోసం పలుమార్లు ఫోనులో సంప్రదించే ప్రయత్నం చేసినా అందుబాటులో లేరు. కాగా ఎంపిఎఫ్‌సి గొడౌన్ల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించి, సకాలంలో పనులు పూర్తిచేయకుంటే ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యాన ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నారు.

గొడౌన్ గోడల మధ్య భారీగా కనిపిస్తున్న గ్యాపులు

కూలిన బీమ్‌ను పరిశీలిస్తున్న ఎంపిటిసి, గ్రామస్తులు

విద్యుత్ కనెక్షన్లకు స్మార్ట్ మీటర్లు వద్దు

మాట్లాడుతున్న సిపిఎం నేత వెంకన్న

ప్రజాశక్తి- కె.కోటపాడు : విద్యుత్ సర్వీసులకు స్మార్ట్ పెట్టాలన్న నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కుతీసుకోవాలని సిపి ం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న డిమాండ్ చేశారు. ఆదివారం యర్రాదేముడు అద్యక్షతన నిర్వహించిన సిపిఎం మండలపార్టీ విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడుతూ, కేంద్రం అమలు చేస్తున్న ,విద్యుత్ సంస్కరణలకు తలొగ్గి, రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్‌మీటర్లను అమర్చేందుకు ఉత్సాహం చూపడం విచారకరమన్నారు. విద్యుత్‌ను కార్పోరేట్ సంస్థలకు కట్టబెట్టాలన్న ప్రభుత్వ నిర్ణయాలను సిపిఎం వ్యతిరేకిస్తుందన్నారు. గత ప్రభుత్వాలు బడా కంపెనీలతో చేసుకున్న విద్యుత్ ఒప్పందాలను సమీక్షిస్తామని గొప్పలు చెప్పిన వైసిపి ప్రభుత్వం, అంతకుమించి అన్నట్లుగా స్మార్ట్‌మీటర్లవిషయంలోదూకుడు ప్రదర్శించడం సిగ్గుచేటని, దీనిపై ప్రజలను సమీకరించి ఉద్యమిస్తామన్నారు. కార్యక్రమంలో వి సూర్యనారాయణ, ఇ నాయుడుబాబు, యు.నాగరాజు యడ్లసూరి దేముడు, పి.పెంటయ్య, ఎం.చెల్లయ్య పాల్గొన్నారు

అ'పూర్వ' కలయిక

చోడవరంలో కలుసుకున్న మిత్రులు

ప్రజాశక్తి- చోడవరం : 1992-94 ఇంటర్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం చౌడువాడ రిసార్ట్ దగ్గర నిర్వహించారు. దాదాపు 30ఏళ్ల తర్వాత 70 మంది పూర్వమిత్రులంతా ఒకచోట కలసి, పాతజ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో వై. లోవరాజు, జి.నారాయణమూర్తి, డి. సత్య, వై.సత్యనారాయణ, ఎం.శ్రీను, సువర్చల, మంజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటర్‌తో తమకు ట్యూషన్ చెప్పిన టీచర్ బ్రహ్మం మాస్టర్‌ను సత్కరించారు.

సబ్బవరం: మండలంలోని అంతకాపల్లి శివారు రావులమ్మపాలెం జెడ్‌పి హైస్కూల్ 1989-90 బ్యాచ్ పదోతరగతి పూర్వద్యార్థుల ఆత్మీయ కలయిక ఆదివారం అడ్డూరు మజ్జిగైరమ్మ గుడి ఆవరణలో జరిగింది. 33 ఏళ్ల క్రితం చదువుకుని, ఎక్కడెక్కడ స్థిరపడిన వారంతా ఒకచోట కలుసుకున్నారు. చిన్ననాటి మధుర జ్ఞాపకాలను అల్లరి చేష్టలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. గ్రూపులుగా ఫోటోలు దిగి సందడి చేశారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన సైన్స్ టీచర్ ప్రకాష్, తెలుగు టీచర్ ఏసుదాసు, సోషల్ టీచర్ విష్ణులను సత్కరించారు.కార్యక్రమంలో సబ్బవరం ఎంపిటిసి బైలపూడి దేముడుబాబు, అన్నంరెడ్డి రమణమ్మ, జక్కాన సత్యవతి, కర్రి సన్యాసమ్మ, కామిరెడ్డి శ్రీనివాసరావు, గండి అప్పలనాయుడు, పంచదార్ల రమణ, గండి నాగరాజు, కొల్లి దేముడుబాబు, సబ్బవరపు నాయుడు, సబ్బవరపు వెంకటరమణ పాల్గొన్నారు.

సబ్బవరంలోకలుసుకున్న పూర్వ విద్యార్థులు

ప్రారంభానికి ముందే శిథిలావస్థకు

- ఏళ్లుగడుస్తున్నా వినియోగంలోకి రాని జీనబాడు బాలికల ఆశ్రమ హాస్టల్ అదనపు భవనం
- అవస్థలు పడుతున్న విద్యార్థినులు
- కోట్ల ప్రజాధనం దుర్వినియోగం
- అధికారుల నిర్లక్ష్యంపై గిరిజనం మండిపాటు

కొత్త భవనం ముందు ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలు

ప్రజాశక్తి -అనంతగిరి : గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల విద్యార్థినులకు అదనపు వసతి కల్పించాలనే లక్ష్యంతో కోట్లాది రుపాయలతో హాస్టల్ భవనం పూర్తి చేసి ఏళ్లు గడుస్తున్నా ప్రారంభానికి నోచుకోని దుస్థితి. ఒకవైపు విద్యారినులు అరకొర వసతితో అవస్థలు పడుతుంటే, మరోవైపు నిర్మాణం పూర్తయిన భవనం ప్రారంభానికి ముందే శిథిలావస్థకు చేరుకుంటోంది. అధికారుల నిర్లక్ష్యానికి, ప్రజాప్రతినిధుల చొరవ లేమికి నిలువెత్తు నిదర్శనంగా అనంతగిరి మండలంలోని జీనబాడు ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమఉన్నత పాఠశాల అదనపు హాస్టల్ భవనం నిలుస్తోంది. వివరాలివి.

మండలంలోని జీనబాడు ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమఉన్నత పాఠశాల విద్యార్థినులకు అదనపు వసతి కల్పనకు రూ.1.942 కోట్ల ఆర్ఎంఎస్ఎ నిధులను 2019-20లో ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. చకచకా నిర్మాణ పనులు చేపట్టి, అప్పట్లోనే భవన నిర్మాణాన్ని పూర్తి చేశారు. అయితే విద్యుదీకరణ పనులు చేపట్టకపోవడంతో అప్పట్లో ప్రారంభానికి నోచుకోలేదు. ఆతర్వాత పట్టించుకునే నాధులే లేకపోవడంతో దాదాపు ఐదేళ్లు గడుస్తున్నా ఇది ప్రారంభానికి నోచుకోక, వినియోగంలోకి రాని పరిస్థితి ఉంది.

ఒకవైపు విద్యార్థినులు చాలీచాలని వసతితో అవస్థలు పడుతుంటే, మరోవైపు నిర్మాణం పూర్తయిన పక్కా భవనాలను వినియోగంలోకి తేవడంతో అధికారుల నిర్లక్ష్యం, నేతల నిర్వాకంపై విమర్శలు వినిపిస్తున్నాయి. దాదాపు ఐదేళ్లుగా దాదాపు రెండు కోట్లతో నిర్మించిన ఈ భవనాన్ని పట్టించుకోకపోవడంతో చుట్టూ పిచ్చిమొక్కలు పేరుకుపోయి, శిథిల భవనంగా సాక్షాత్కరిస్తోంది. మరోవైపు భవనం గోడలు చెదలు పట్టి, బీటలు వారిపోతున్నాయని స్థానికులు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, జీనబాడు బాలికల హాస్టల్ అదనపు భవనానికి విద్యుత్ సౌకర్యం కల్పించి వినియోగంలోకి తెచ్చే చర్యలు చేపట్టాలని, తద్వారా బాలికల వసతి కష్టాలకు మోక్షం కల్పించాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గ్రామస్తులు వేడుకుంటున్నారు. దీనిపై అధికారులు ఎలా స్పందిస్తారో చూడాలి

కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

ఉత్సాహంగా సండే స్పార్క్

ప్రజాశక్తి-విశాఖపట్నం: బాలల్లో విజ్ఞానం, వినోదం, వికాసం పెంపొందించడం కోసం వైజాగ్ చిల్డ్రెన్స్ క్లబ్ చేపట్టే కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం సండే స్పార్క్ అంటే ఆటపాటలతో సైన్స్, కళలు, నైపుణ్యాలను పెంచే కార్యక్రమాన్ని ఆదివారం ఏర్పాటు చేసింది. ఈ వేదికలో స్టూడెంట్స్ టీచర్లుగా ఉన్నారు. శిక్షణ పొందిన వాలంటీర్లు నివాస ప్రాంతాల్లో క్లబ్ దగ్గరకు వెళ్లి పిల్లలకు వివిధ అంశాలపై చర్చించి, వారి అనుమానాలు నివృత్తి చేస్తారు. ఇటువంటి ప్రయత్నం పిల్లల్లో విజ్ఞానాన్ని పెంచుతుంది. ఎన్నో ప్రశ్నలు పిల్లల నుంచి వచ్చాయి. రాత్రి పడుకుని తలెత్తి ఆకాశం వంక చూస్తే ఎన్నో నక్షత్రాలు కనిపిస్తాయి. ఈ నక్షత్రాలేమిటి? ఎన్ని ఉంటాయి? మన కనుచూపు మేర దాటి ఆకాశం ఉందా? ఆకాశం అంటే ఏమిటి? ఈ విశ్వానికి సరిహద్దులున్నాయా? మనం ఉన్న భూమి సంగతేమిటి? అవన్నీ ఎప్పుడు పుట్టాయి? తిరుగుతున్నాయి అంటారే మరి మనము ఎందుకు తిరగము?! వీటి గమ్యం ఏమిటి? చివరికి ఏమౌతుంది? అసలా "చివర" అంటూ ఉందా? విశ్వంలో మన అడ్రెస్ ఎక్కడ? భూమికి సూర్యునికి మధ్య దూరం, గ్రహాల మధ్య దూరాలు ఎంత? నక్షత్రాలకు పుట్టుక, మరణం ఉంటుందా? ఈ భూమి మీదేనా జీవరాశి ఉంది? ఈ అనంత విశ్వంలో మరెక్కడైనా జీవుడు వున్నాడా? ఉంటే, వాళ్ళు ఎలా ఉంటారు? ఈ విశ్వసృష్టి రహస్యాన్ని మానవుడు కనుక్కోగలుగుతాడా? ఇలా వారి బుర్ర నిండా ప్రశ్నలే.?

వచ్చిన పిల్లలను సౌర మండలంగా చేసి సూర్యుడు చుట్టూ గ్రహాలు తిరిగే పద్ధతి చేయించి ప్రాక్టికల్‌గా చేయించడం వల్ల అనుభూతి చెందడంతో పాటు దాని వెనుక ఉన్న సైన్సు తెలుసుకున్నారు. అభివృద్ధి చెందే శాస్త్ర విజ్ఞానమే మానవాళి మనుగడకు పునాది అవుతుంది. అనే అంశంతో ముగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భీమిలి, మధురవాడ, అరిలోవ, మద్దిలపాలెం, అక్కయ్య పాలెం, జగదాంబ, కంచరపాలెం, గోపాలపట్నం, మల్కాపురం, పెందుర్తి, గాజువాక, స్టీల్ జోన్ కన్వీనర్లు పాల్గొన్నారు.

కార్యక్రమానికి హాజరైన చిన్నారులు

ఆహ్లాద నిలయం..అరుకు పద్మాపురం

-విహారంతో పాటు ఇక విడిది
-పర్యాటకులకు "ట్రీ కాసిల్"
-గిరిటేజ్ క్యాంటీన్, వీడివీకే షాప్..

ట్రీ కాసిల్

ప్రజాశక్తి పాడేరు,అరకులోయ: ఆంధ్ర ఊటీగా పేరుగాంచిన అందాల అరకులోయ పద్మాపురం గార్డెన్స్ అంటే తెలియని, చూడని వారు ఉండరు. అందమైన పూల చెట్లు వివిధ రకాల పండ్ల చెట్లు, అందమైన పగోడాలు, ఉద్యానవన విహారానికి టాయ్ ట్రైన్ తోపాటు పిల్లల కోసం పెద్దల కోసం ప్రత్యేకంగా ఆట వస్తువులు మరెన్నో అందమైన ఆకృతులతో అందంగా తీర్చబడిన పద్మాపురం గార్డెన్స్‌లో ఇప్పుడు ఉద్యాన విహారంతో పాటు పర్యాటకులు విడిది చేసేందుకు "ట్రీ కాసిల్" పేరుతో ఆరు కాటేజీలను ఐటిడిఏ అందుబాటులోకి తెచ్చింది. గతంలో ఈ పద్మాపురం గార్డెన్‌లో ట్రీ హాట్స్ ఉండేవి. ఇవి శిథిలం కావడంతో కొత్తగా ట్రీ కాసిల్ పేరుతో సుమారు 36 లక్షల వ్యయంతో ఆధునిక వసతులతో ఆరు కాటేజీలతోపాటు ఆరు పగోడాలను నిర్మించారు. ఈ కాటేజీలు పర్యాటకులకు అందుబాటులోకి తీసుకొచ్చారు. పద్మాపురం గార్డెన్స్‌లో సుమారు నాలుగు ఎకరాల సువిశలమైన ప్రాంగణంలో ఈ "ట్రీ కాసిల్ "ను తీర్చిదిద్దారు. నేచురల్‌గా కనిపించే విధంగా రాళ్లతో వాటర్ ఫౌంటెన్‌తో పాటు కాటేజీలలో ఉండే పర్యాటకుల కోసం ఆరుబయట కూర్చుని పూల తోటల మధ్య ప్రకృతిని ఆస్వాదించేందుకు ప్రత్యేకంగా ఆరు పగోడాలను నిర్మించారు. విద్యుత్ దీపాలంకరణతో గార్డెన్ నవీకరించారు. కాటేజీల్లో బస చేసే వారి కోసం కాట్స్ ఫర్నిచర్ వంటి ఖరీదైన సౌకర్యాలు కల్పించారు. ఈ కాటేజీల్లో శుక్ర, శని, ఆదివారాల్లో ఉండేందుకు రూ.4వేల ధర, మిగిలిన రోజుల్లో 3500 ధర నిర్ణయించారు. ఇద్దరు పెద్దలు, ఇద్దరు పిల్లలతో ఒక కుటుంబం ఒక కాటేజీలో ఉండడానికి వీలు కల్పించారు. ఇక్కడ బస చేసే పర్యాటకుల కోసం గిరిటేజ్ క్యాంటీన్ పేరుతో ఒక రెస్టారెంట్ ను ఏర్పాటు చేశారు. అలాగే ట్రీ కాసిల్ లో ఉండే పర్యాటకులకు గార్డెన్, ట్రైబల్ మ్యూజియం ప్రవేశ రుసుము, రెస్టారెంట్లో బ్రేక్ ఫాస్ట్ ఉచితం కల్పించారు. ఈ రెస్టారెంట్లో గిరిజన వంటకాలు లభించడం మరొక ప్రత్యేకం! అలాగే ఈ ప్రాంగణంలో వన్ దన్ వికాస్ కేంద్రం పేరుతో కాఫీ, రాజ్మా, తేనే తదితర గిరిజన ఉత్పత్తులు లభించే షాపును పర్యాటకుల సౌలభ్యం కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. పద్మాపురంలో నూతనంగా నెలకొల్పిన ఈ ట్రీ కాసిల్ అరకు పర్యాటకానికి అదనపు ఆకర్షణ కానుంది.

నూతనంగా నిర్మించిన కాటేజ్‌లు

జలపాతంలో సౌకర్యాలు మెరుగు.

పాడేరుకు సమీపంలోని జిమాడుగుల మండలంలో కొత్తపల్లి జలపాతం పర్యాటకులను అమితంగా ఆకట్టు కుని ఎంతో ప్రాచుర్యం పొందింది. ఐటిడిఏ గతంలో ఇక్కడ సుమారు కోటి రూపాయలు పైగా నిధులు వెచ్చించి అభివృద్ధి చేసింది. పర్యాటకుల విజ్ఞప్తి మేరకు తాజాగా మరో 10 లక్షల రూపాయల నిధులతో సౌకర్యాలు మెరుగు పరిచేందుకు పలు అభివృద్ధి పనులు ఐటీడీఏ నిర్వహిస్తోంది. ఈ జలపాతాన్ని పర్యాటకులు కింద వరకు వెళ్లి చూసేందుకు వీలుగా రేయిలింగ్ ఏర్పాటు చేస్తున్నారు. అలాగే మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టారు. పర్యాటకులకు సౌకర్యవంతంగా కొత్తపల్లి జలపాతాన్ని తీర్చిదిద్దు తున్నారు.

రూ 36 లక్షలతో 12 కాటేజీలు...

అరకులోయలోని కొత్తవలస హెచ్ఎంటిసి ఫారం లో పర్యాటకుల విడిది కోసం 36 లక్షల వ్యయంతో ఆధునిక సౌకర్యాలతో 12 కాటేజీలను ఐటిడిఏ నిర్మిస్తోంది. రోజుకు ఒక కాటేజీకి 2000 రూపాయలు చొప్పున అద్దె నిర్ణయించి పర్యాటకులకు అందుబాటులోకి తీసుకొస్తుంది. అరకు సమీపంలోని కొల్లా పుట్ లో పర్యాటకుల కోసం నిర్మించిన 12 కాటేజీలు పర్యాటకులకు ఎంతో ఆకర్షణీయంగా సౌలభ్యంగా ఉన్నాయి. గిరి గ్రామదర్శిని పేరుతో పెదలబుడు లో నిర్మించిన 14 కాటేజీలు పర్యాటకులకు ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఆధునిక సౌకర్యాలతో పాటు ఆహ్లాదాతన్ని అందించే విధంగా కొండల నడుమ కాటేజీలను అందంగా తీర్చిదిద్దారు. పాడేరు ఏజెన్సీలో ఐటీడీఏ ద్వారా జరుగుతున్న పర్యాటకాభివృద్ధి ప్రాజెక్ట్ అధికారులు పర్యవేక్షణలో ఒక

ఉపాధి కల్పన లక్ష్యం

పాడేరు ఏజెన్సీలో ఇది యువతకు ఉపాధి కల్పన లక్ష్యంతో పర్యాటకుల్ని ఆకట్టుకునే ప్రాంతాల్లో ఐటీడీఏ ద్వారా అభివృద్ధి చేస్తున్నాం. కొత్తపల్లి జలపాతం, పద్మాపురం గార్డెన్స్, కొల్లా పుట్, గిరి గ్రామదర్శిని, కొత్తవలస హెచ్ ఎన్ టి సి వంటి పర్యాటక ప్రాంతాల్లో సుమారు 130 మంది గిరిజనులకు ఉపాధి అవకాశాలు పొందుతున్నారు. గిరిజన యువతకు శాశ్వత ఉపాధి కల్పన లక్ష్యంగా ఏజెన్సీలో పర్యాటక అభివృద్ధి పై ప్రత్యేక దృష్టితో ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నాము.

వి అభిషేక్
ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి
పాడేరు

త్వరితగతిన బిఎన్ రోడ్డు పనులు

ఉత్తరాంధ్ర జిల్లాల వైసిపి పరిశీలకులు వైవి సుబ్బారెడ్డి

మాట్లాడుతున్న వైవి సుబ్బారెడ్డి

ప్రజాశక్తి -కొత్తకోట:ఆంధ్ర రాష్ట్రానికి జగన్మోహన్ రెడ్డి మరల సీఎం కావాలని అందుకు పార్టీ క్యాడర్ శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఉత్తరాంధ్ర జిల్లాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు వై వి సుబ్బారెడ్డి పిలుపునిచ్చారు.నర్సీపట్నం -చోడవరం (బిఎన్) రోడ్డు పనులు రెండు లేక మూడు నెలలో పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. చోడవరం నియోజకవర్గం రావికమతం, రోలుగుంట మండలాలకు చెందిన గ్రామ కన్వీనర్లు, గృహ సారధులు, వాలంటీర్లతో పాటు పార్టీ ముఖ్య నాయకులతో కొత్తకోట రవి థియేటర్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ, భారతదేశంలో విజన్ ఉన్న సీఎంగా వైయస్ జగన్మోహన్‌రెడ్డి పేరొందారన్నారు. గత నాలుగున్నర ఏళ్లలో అనేక సంక్షేమ పథకాలు అమలు పరిచిన ఘనత సీఎం జగన్మోహన్‌రెడ్డికి దక్కిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను సుమారు 98 శాతం నెర వేర్చడంలో రికార్డు నమోదు చేశారన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో ఇచ్చిన 600 హామీలలో కేవలం 10 శాతం కూడా అమలు చేయని ఘనత చంద్రబాబుకు దక్కిందని విమర్శించారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రజలకు సులువుగా అందేందుకు సచివాలయ, వాలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేశామని తెలిపారు. నవంబరు ఒకటి నుంచి నిర్వహించే ప్రతిష్టాత్మకమైన కార్యక్రమంలో ప్రజలను భాగస్వాములు చేసి సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. అంతకుముందు అనకాపల్లి పార్లమెంటు సభ్యురా లు సత్యవతి మాట్లాడుతూ, ప్రస్తుతం రాష్ట్రంలో విద్య, వైద్యం, సంక్షేమ ఫలాలు ప్రజలకు అతి చెరువులో ఉన్నాయని పేర్కొన్నారు. మంచి విజన్ గల నాయకునితో కలిసి పని చేయడం తమకు గర్వంగా ఉందని ఎంపి సంతోషం వ్యక్తం చేశారు. చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ రావికమతం, రోలుగుంట మండలాలలో సుమారు రూ.3680 కోట్ల నిధులతో పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. రాబోవు కాలంలో మరింత అభివృద్ధి కి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు బొడ్డేటి ప్రసాద్, నియోజకవర్గం పరిశీలికులు చొక్కాకుల వెంకటరావు, ఎంపిపి పైల రాజు, వై.శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు గుమ్ముడు సత్యదేవ్, అప్పలనాయుడు, జెడ్‌పిటిసి తలారి రమణమ్మ ఆదిమూర్తి, సర్పంచ్, ఎంపిటిసి సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

నగదును ఇస్తున్న టిడిపి నేత పైలా ప్రసాదరావు

రూ.5 వేల ఆర్థిక సాయం

ప్రజాశక్తి -చీడికాడ:మాడుగుల నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఆ పార్టీ నేతల పైలా ప్రసాదరావు తెలిపారు. మండలంలోని చెట్టుపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తుంపాల రామకృష్ణకు చెందిన రెండు ఆవులు అనారోగ్యంతో మృతి చెందాయన్న విషయం తెలుసుకొన్న మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పైలా ప్రసాదరావు కుటుంబ సభ్యులకు రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొర్లె గణేష్, మాజీ సర్పంచ్ పాతాళం ఎర్నాయుడు, పాతాళం మహేష్, పాతాళం సత్యారావు, అప్పలనాయుడు, గోవింద, విస్సారపు దుర్గారావు సిరిసిపల్లి శ్రీను, చంద్రశేఖర్, తమడాన సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-ఎస్.రాయవరం:మాదిగల మరో విశ్వరూప మహా పాదయాత్రను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ నేత మల్లి బాబు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని మాదిగపేటలో ఆదివారం ఎమ్మార్పీఎస్ పాయకరావు పేట నియోజక వర్గం ఇంచార్జి గంపల చిన రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఆలంపూర్ నుండి హైదరాబాదు వరకు మాదిగల మరో విశ్వరూప మహా పాదయాత్రను మంద కృష్ణ మాదిగ ఈ నెల 7వ తేదీన ప్రారంభించారన్నారు. ఈ పాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కృష్ణ మాదిగ పాద యాత్ర పోస్టర్స్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు తాతపూడి సత్యనారాయణ మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా నాయకుడు కొల్లి చిన్న అప్పారావు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా యువసేన కో కన్వీనర్ కుందూరు ప్రవీణ్ కుమార్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు దూలపల్లి నానాజీ, చిందాడ చిన అప్పారావు పాల్గొన్నారు.

గ్రంథాలయాల్లో 'చదవడం మాకిష్టం'

ఆడిస్తున్న లైబ్రేరియన్ దమయంతి

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:స్థానిక శాఖా గ్రంథాలయంలో చదవడం మాకిష్టం అను కార్యక్రమాన్ని గ్రంథాలయధికారిణి పి.దమయంతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాస్ రీడింగ్, బాలల నీతి కథలు, అక్షర పఠనం వంటి వాటిని విద్యార్థులతో చేయించారు. ఆవు మన అందరికి తల్లి, ఉమ్మడి బాధ్యత, అను కథలు నీతి కథలు వినిపించి పిల్లలతో చదివించారు. పిల్లలకు ఆంగ్ల అక్షరములు, బొమ్మలతో జంబ్లింగ్ గేమ్ ఆడించారు. ఈ సందర్భంగా ధమయంతి మాట్లాడుతూ, దసరా సెలవులలోగ్రంథాలయాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు పి. ప్రభాకర్ పాల్గొన్నారు.

గొలుగొండ:గ్రంధాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని గొలుగొండ గ్రంథాలయాధికారి ఎన్.రాజుబాబు కోరారు. ఆదివారం గ్రంథాలయంలో విద్యార్థుల కోసం చదవడం మాకిష్టం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం బుక్ రీడింగ్, కథలు చెప్పడం పోటీలతో పాటు మ్యూజికల్ చైర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు ఖాళీ సమయాల్లో గ్రంథాలయాలకు వచ్చి అవసరమైన పుస్తకాలను చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

అవార్డును స్వీకరిస్తున్న శ్రావణి

చెస్‌లో శ్రావణి ప్రతిభ

ప్రజాశక్తి-ఎస్.రాయవరం: 36వ జాతీయస్థాయి చదరంగం పోటీలలో ఎస్ రాయవరం గ్రామానికి చెందిన భీమరశెట్టి శ్రావణి జాతీయ స్థాయిలో 8వ స్థానం పొందినట్టు తల్లిదండ్రులు తెలిపారు. ఆదివారం రాయవరం గ్రామానికి చెందిన తన తండ్రి భీమరశెట్టి యుగేంద్ర తెలిపిన వివరాల ప్రకారం.. 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు విశాఖపట్నంలో జరిగిన అండర్ 11 బాలికల చెస్ విభాగంలో శ్రావణి 8వ స్థానం పొంది జాతీయస్థాయికి ఎంపికైనట్టు తెలిపారు. శ్రావణిని వైసిపి జిల్లా సెక్రెటరీ కొనతల శ్రీను, కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.



రక్తదానం చేస్తున్న దాతలు

పొంగలిపాకలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-మాడుగులరూరల్:మండలంలోని పొంగలిపాక యూత్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. మానవ ప్రాణాన్ని నిలబెట్టడంలో రక్తదానం ప్రధాన పాత్ర పోషిస్తుందని మాజీ ఎంపీటీసీ ఉండూరు దేవుడు అన్నారు. స్థానిక ఎంపీపీ పాఠశాలలో నిర్వహించిన రక్తదాన శిబిరం ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు కొనసాగింది. చత్రపతి శివాజీ వాలంటరీ బ్లడ్ సెంటర్ నిర్వాహకుడు మట్టా సాయికుమార్ పర్యవేక్షణలో సుమారు 30 మంది వరకు రక్త దాతలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాయన సత్యనారాయణ, ఉప సర్పంచ్ ఉండూరు భాస్కర్ పాల్గొన్నారు.

పరామర్శిస్తున్న టిడిపి, జనసేన నేతలు

మీగడకు పరామర్శ

ప్రజాశక్తి- నక్కపల్లి:నక్కపల్లి కి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మీగడ సత్తిబాబును నక్కపల్లిలో ఆయన స్వగృహం నందు ఆదివారం టిడిపి, జన సేన నేతలు పరామర్శించారు. మీగడ సత్తిబాబు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స తీసుకుని ప్రస్తుతం ఆయన నక్కపల్లి లో తన స్వగృహమునందు కోలుకుంటున్నారు. ఈ మేరకు బైరా దిలీప్ చక్రవర్తి, మాజీ ఎమ్మెల్సీ, జనసేన పార్టీ నాయకురాలు లక్ష్మీ శివకుమారి సత్తిబాబును పరామర్శించి, ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంపై అడిగి తెలుసుకున్నారు. కొప్పిశెట్టి బుజ్జి, కల్లేపల్లి బాబ్జి రాజు, మెరుగు నాగేశ్వరరావు, కర్రి వెంకట సత్యనారాయణ, రామకృష్ణ తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయం

మాట్లాడుతున్న శ్రీనుబాబు

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ పని చేస్తుందని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు అన్నారు. ఆదివారం ఆర్‌డివో కార్యాలయ సమీప ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫెడరేషన్ నర్సీపట్నం ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీనుబాబు మాట్లాడుతూ, జర్నలిస్టులకు ఒకొక్కరికి 5 లక్షలు విలువ చేసే ప్రమాద బీమా కార్డులు అందజేయడం అభినందనీయమన్నారు.యూనియన్లకు అతీతంగా ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. విశాఖ అర్బన్ అధ్యక్షులు పి.నారాయణ మాట్లాడుతూ, సభ్యుల సంక్షేమానికి నర్సీపట్నం ప్రెస్ క్లబ్ చేస్తున్న సేవలను కొనియాడారు. రాష్ట్రంలోనే అతి పెద్ద యూనియన్‌గా ఫెడరేషన్ ఆవిర్భవించిందన్నారు. అనకాపల్లి జిల్లాలో అత్యధిక శాతం సభ్యులు ఉండడం, నిరంతరం సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం ఇతర యూనియన్లకు ఆదర్శనీయమన్నారు. అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బి.వెంకటేష్, ప్రధాన కార్యదర్శి బి.ఈశ్వరరావులు సభ్యుల సంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమ వివరాలను తెలియజేశారు.అనంతరం జర్నలిస్టులకు ప్రమాద బీమా పాలసీ కార్డులు అందజేశారు. వీటితోపాటు. వాహనాలకు సంబందించిన స్టిక్కర్లు అందచేసారు. సీనియర్ జర్నలిస్టులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యవర్గ సభ్యులు జి.శ్రీనివాస్, ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ వైజాగ్ అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు, యూనియన్ నాయకులు రమేష్, బాషా, పైలా రామారావు, నటరాజ్, కె.గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం

ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నికైంది. అధ్యక్షులుగా బి.ప్రసాద్ (నర్సీపట్నం), ప్రధాన కార్యదర్శిగా ఎమ్.రాజు (కోటవురట్ల, ఆంధ్రజ్యోతి),
ఉపాధ్యక్షులుగా ఎమ్.శ్రీరామూర్తి (ప్రజాశక్తి), ఆర్.శివ (మనం), కోశాధికారిగా జి.సత్య నారాయణ (విశాఖ టుడే), కార్యవర్గ సభ్యులుగా టీ.మాణిక్యం, పి.సత్య నారాయణ, ఆర్.ఈశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

నేడు ఆదివాసీల రాష్ట్ర సదస్సు

ప్రజాశక్తి-పాడేరు: అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో ఈనెల 9న సోమవారం సిపిఎం అధ్వర్యంలో ఆదివాసీల రాష్ట్ర సదస్సును నిర్వహిస్తున్నామని సిపిఎం అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స తెలిపారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ డాక్టర్ మిడియం బాబురావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కె.లోకనాథం హాజరవుతున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆదివాసీ ఉద్యమ ప్రతినిదులు హాజరవుతారని తెలిపారు.

రేషన్ సరుకులకు పడిగాపులు

-యంత్రాలకు సాంకేతిక లోపం
-అందని సిగ్నల్స్

ప్రజాశక్తి-కొత్తకోట: రావికమతం మండలం కొత్తకోటలో గత నాలుగు రోజులుగా ప్రజా పంపిణి రేషన్ బియ్యం ప్రజలకు అందడం లేదు. బియ్యం పంపిణికి సంబంధించిన యంత్రం సాంకేతిక లోపంతో తరుచూ మోరాయిస్తూ ఉండడంతో పాటు సిగ్నల్ వ్యవస్థ సరిగా లేకపోవడంతో లబ్ధిదారులకు బియ్యం పంపిణి సాగడం లేదు. గ్రామంలో సుమారు ఎనిమిది రేషన్ సరఫరా డిపోలు ఉండగా సుమారు 8 వేల రేషన్ కార్డు లబ్ధిదారులు ఉన్నారు. ప్రతి నెలా ఒకటి నుంచి 15 వ తేదీ వరకూ సరఫరా చేయాల్సి ఉంది. గ్రామంలో ఇంత వరకూ కనీసం 30 శాతం మందికి కూడా సరుకులు సరఫరా కాలేదు. సరుకులు పంపిణికి రెండు వాహనాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఒక్కో వాహనానికి నాలుగు డిపోల సరుకులు పంపిణి చేస్తారు. ప్రస్తుతం డిపో నెంబర్ 7లో బియ్యం పంపిణీ చేపట్టారు. ఈ డిపో పరిధిలో ఎస్సి కాలనీ, అరందతి కాలనీ లలో లబ్ధిదారులు ఉన్నారు. వీరికి సరుకులు సరఫరా కాక ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై మండల స్థాయి అధికారులకు తెలిపినా పట్టించు కోలేదనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో రేషన్ సరుకులు కోసం లబ్ధిదారులు డిపోల పడి గాపులు కాస్తున్నారు. ఇప్పటికైనా సంబందించిన అధికారులు చొరవ చూపి సరుకుల పంపిణికి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు..

వేచివున్న లబ్ధిదారులు

పరిశీలిస్తున్న అధికారులు

రంగురాళ్ల క్వారీని పరిశీలించిన ఉన్నతాధికారుల బృందం

- తవ్వకాలు చేపడితే చర్యలు: స్క్వాడ్ డిఎఫ్ఓ

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలో అటవీశాఖ భూముల్లో ఉన్న రంగురాళ్ల క్వారీ ప్రాంతాలను ఆదివారం అటవీశాఖ ఉన్నతాధికారుల బృందం పరిశీలించారు. స్క్వాడ్ డిఎఫ్ఓ సోమసుందర్, నర్సీపట్నం డిఎఫ్ఓ రాజారావులు మరి కొంతమంది ఉన్నతాధికారులతో కలిసి ముందుగా సాలిక మల్లవరం, కరక ఆరిలోవ అటవీ ప్రాంతంలో ఉన్న రంగురాళ్ల క్వారి ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సోమసుందర్ మాట్లాడుతూ, రంగురాళ్ల క్వారి ప్రాంతాల్లో ఎటువంటి తవ్వకాలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తామన్నారు. ఎవరైనా తవ్వకాలు చేపడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం రేంజర్ లక్ష్మీనర్సు, సెక్షన్ అధికారి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రెగ్యులర్ చేయాలని ఉపాధ్యాయుల వినతి

ప్రజాశక్తి- కె.కోటపాడు : 1998 డిఎస్సిలో ఇటీవల ఉపాధ్యాయులుగా నియమితులైన తమ సర్వీసులను రెగ్యులర్ చేయాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణకు వినతిపత్రం అందించారు. ఆదివారం మర్రివలసలో మంత్రిని కలిసి తమ సమస్యలను విన్నవించారు. జిల్లాలో355మంది ఖాళీగా ఉన్న స్థానాల్లో ఉపాధ్యాయులుగా నియమితులమయ్యామన్నారు. ఇప్పటికీ అనేక మంది వయస్సు మీరిపోవడంతో అర్హత సాధించలేకపోయారన్నారు. ఈ నేపథ్యంలో తమకు ఉద్యోగభద్రత కల్పించాలని కోరారు. దీనిపై మంత్రి స్పందిస్తూ, 1998 డిఎస్సి ఉపాధ్యాయులకు న్యాయం చేస్తానన్నారు కార్యక్రమంలో సిరికి సూర్యనారాయణ, బండారు మంగపతి, వేచలపు ఈశ్వరరావు, బి.సత్యారావు, జయంతి సుబ్బారావు, కె జగన్నాథం, ఓ వెంకటరావు పాల్గొన్నారు.

మంత్రి బొత్సకు వినతిపత్రం ఇస్తున్న 1998 డిఎస్సి టీచర్లు

బహుముఖ ప్రజ్ఞాశాలి.. అడివి బాపిరాజు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ప్రముఖ నవలా రచయిత, స్వాతంత్ర్య సమరయోధుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి అడివి బాపిరాజు 128వ జయంతి వేడుకలు బీచ్‌రోడ్డులోని ఆయన విగ్రహం వద్ద ఆదివారం ఘనంగా జరిగాయి. అడివి బాపిరాజు మెమోరియల్ ట్రస్ట్ వర్కింగ్ ప్రెసిడెంట్ సన్ మూర్తి, సభ్యులు వైకె.రాజు, ప్రతిభ, అడవి రాజు తదితరులు కలిసి ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సన్ మూర్తి మాట్లాడుతూ జీవితాన్ని కావ్యంగా మలుచుకున్న వ్యక్తి అడివి బాపిరాజు అని కొనియాడారు. న్యాయ కోవిదునిగా, సినీ ఆర్ట్ డైరెక్టర్‌గా, చిత్రకారునిగా ప్రముఖ నవలా రచయితగా ఆయన సేవలు అమోఘమన్నారు. తెలుగు సాహిత్య రంగంలో ఎనలేని కృషిచేసిన ఆయన నేటితరం కళాకారులకు, కవులకు ఆదర్శప్రాయమని కొనియాడారు.

ఘనంగా ఎపిఎంఎస్ఆర్‌యు వ్యవస్థాపక వేడుకలు

ప్రజాశక్తి - కలెక్టరేట్ : ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రెజెంటేటివ్స్ యూనియన్ (ఎపిఎం ఎస్ఆర్‌యు) వ్యవస్థాపక వేడుకలు ఆదివారం నగరంలో ఘనంగా జరిగాయి. మెడికల్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పివి.సుధాకర్ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కెవిపి.చంద్రమౌళి, జిల్లా కార్యదర్శి స్రవంతి మాట్లాడుతూ తమ యూనియన్ సభ్యుల సమస్యలపైనే కాకుండా.. మందులు ధరలు తగ్గించాలని, నకిలీ నాసిరకం మందులను అరికట్టాలని, నల్ల బజారులో మందుల అమ్మకాలు ఆపాలని ఉద్యమిస్తోందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేయాలని పోరాడుతోందన్నారు. యూనియన్ రాష్ట్ర నాయకులు సంజయ్ కుమార్, రాజేశ్వరరావు, శ్రీకాంత్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఐఎన్ఎస్ వాగిర్ సిబ్బందికి అభినందనలు

ప్రజాశక్తి-ఎంవిపి.కాలనీ: స్వదేశీయంగా నిర్మించిన కల్వరి తరగతి జలాంత ర్గాములలో ఐదోది అయిన ఐఎన్ఎస్ వాగిర్ ఆస్ట్రేలియాలోని ఫ్రీ మాంటిల్‌ను సందర్శించి ఆర్ఎఎన్‌తో ద్వైపాక్షిక విన్యాసాల్లో పాల్గొని విజయవంతంగా విశాఖకు తిరిగి వచ్చిన సందర్భంగా సిబ్బందిని తుర్పునావికాదళ ప్రధాన అధికారి, వైస్ అడ్మిరల్ రాజేష్ పెంధార్కర్ అభినందించారు. ఈ సందర్భంగా రాజేష్ పెంధార్కర్ పలు విషయాలపై వారితో మాట్లాడారు.

సిబ్బందిని అభినందిస్తున్న అధికారులు